స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 203 • హైదరాబాద్ సోమవారం 6-8-1962 • 4 పేజీలు 7 నయాపైసలు

102140

### మధ్యప్రదేశ్‌కు రష్యానుండి బొగ్గుగనుల యంత్రాలు

రాంచి ఆగస్టు 5

మధ్యప్రదేశ్‌లోని రెండు బొగ్గుగనుల త్రవ్వకానికై రు. 2 కోట్ల 70 లక్షల విలువచేయగల యంత్రసామాగ్రి పరఫరాకు ఒక సోవియట్ సంస్థతో జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ ఈ మధ్య రెండు ఒప్పందములు చేసుకున్నది.

ఈ రెండు గనులు కాంకి, సురాకాచార్, ఇవి కోర్బా బొగ్గుగనుల సమీపంలో ఉన్నాయి. ఈ గనుల త్రవ్వకానికి యంత్రసామాగ్రిని అమర్చడంలో రెండు సంవత్సరాలకాలం సోవియట్ సాంకేతిక సహాయం గూడా లభిస్తుంది.

### విదేశాలలో అవ్రో విమాన ప్రదర్శన

కాన్పూర్, ఆగస్టు 5

అవ్రో 748 విమానాన్ని బర్మా, థాయిలాండ్, మలేసియా, ఇండోనీషియాలలో ప్రదర్శించి ఈరకం విమానాలంమ్మే అవకాశాల పరిశీలించేదుకు భారతదేశంలో తయారు చేయబడిన కొత్త అవ్రో 748 విమానం కాన్పూర్‌నుండి ప్రదర్శనా పర్యటనపై తీసుకొని వెళ్లబడింది. ఇక్కడి ఐ.ఎ.ఎఫ్. వర్క్‌షాప్‌లో తయారుచేయబడిన ఈవిమానంలోనికి మొత్తం 18 మంది వైమానిక సిబ్బంది గ్రూప్ క్యాప్టెన్ ఎమ్ భాస్కరన్ నాయకత్వంలో వెళ్లారు. ఈవిమానాన్ని స్క్వాడ్రన్ లీడర్ కె. భార్గవ నడుపుతున్నారు.

# నియోజక వర్గాల పునర్విభజన

## ప్రారంభ కృషికి హైదరాబాదులో చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5

నియోజక వర్గాల పునర్విభజనకు సంబంధించిన ప్రారంభకృషిని గురించి హైదరాబాదులో ఆగస్టు 10 నుంచి మూడురోజులపాటు జరిగే ఎన్నికల ముఖ్యఅధికారుల సమావేశంలో చర్చిస్తారు. చీఫ్ ఎన్నికల కమిషనర్ శ్రీ కె.వి.కె. సుందరం ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన న్యాయశాస్త్ర నిబంధనలు కూడ చర్చకు వస్తాయి. ఎన్నికలసందర్భంగా ఓటర్ల జాబితాల తయారీ, సవరణలు జిల్లాఅధికారి అజ్మాయిషీక్రింద జరగాలన్న అభిప్రాయాన్ని అనేక రాష్ట్రాలు వెలిబుచ్చాయి. ఎన్నికలు పూర్తయిన తర్వాత బ్యాలటు పెట్టెలను పోలింగు కేంద్రాల నుంచి ఓట్లు లెక్కపెట్టే చోట్లకు తరలింపు సందర్భములో జరిగే అక్రమాలను బ్యాలెట్ పత్రాల నిలువ చేసినప్పుడు చెదలు పట్టుటము మొదలయినవాటిని నిరోధించేందుకు చట్టరీత్యా నిబంధనలు లేవు. బ్యాలెటు పత్రాలను లెక్కపెట్టే టప్పుడు పోలింగు స్టేషను వారీగా బ్యాలటుపత్రాల విషయములో బుద్ధిపూర్వకంగా అక్రమాలు జరిగిన సందర్భములో ఆ పోలింగు కేంద్రాలలో ఎన్నిక తిరిగి జరపాలా అవసరం లేదా అన్న ప్రశ్న పుడయిస్తుంది. పోలింగు స్టేషనులో ఓట్లుచేయడం పూర్తిఅయిన వెంటనే ఓట్లలెక్కింపు ప్రారంభించడం వాంఛనీయమా అన్న ప్రతిపాదన కూడ ఈ సమావేశంలో చర్చకు వస్తుంది. అందువల్ల ఆరాజకీయపక్షాలు ప్రకటించడానికి వీలవుతుంది.

క్రిందటి జనరలు ఎన్నికల సందర్భములో కొన్ని పోలింగు కేంద్రాలలో ఓట్లు తిరిగి లెక్కించవలసి అవసరమైన సందర్భాలు [illegible] కొందరు రిటర్నింగు ఆఫీసర్లుఅట్టి అభ్యర్థనలను తిరస్కరించినట్లు ఫిర్యాదులు వచ్చాయి. అట్టి దరఖాస్తులు, రిటర్నింగు ఆఫీసరు ఎన్నికల ఫలితము ప్రకటించకముందు ఎన్నికల కమిషనుకు చేరితే ఏదయినా చేయడానికి అవకాశం వుంటుంది. ఎన్నికల ఫలితాలు ప్రకటితమయితే ఎన్నికల కమిషన్ ఎట్టి చర్యాతీసుకోజాలదు.

ఫిర్యాదుచేసిన అభ్యర్థి జాబితాకు ఓట్లు తిరిగి లెక్కింపు జరిగే విధానాన్ని ఈ సమావేశం చర్చిస్తుంది. కెనడా ఎన్నికల చట్టంలో ఓట్లు తిరిగి లెక్కింపు ఆ ప్రాంతపుజిల్లా జడ్జిచేయాలన్న నిబంధన వున్నది. ఈ సమావేశము ఈ అంశాన్ని కూడ పరిశీలిస్తుంది.

క్రిందటి జనరలు ఎన్నికల ఏర్పాట్లను నిబంధనల సవరణ పద్ధతిన్ని సమీక్షిస్తారు.

## మేలురకం విత్తనాలవల్ల రాబడి 15 శాతం పెంపు

### కేంద్రాహార శాఖ ప్రత్యేక కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5

విత్తనాల ఉత్పత్తి, పంపిణీ విధానాలను మెరుగుపరచడానికి తీసుకునే చర్యలను కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎ.డి. పండిట్ సాంద్ర వ్యవసాయ కార్యక్రమం అమలు జిల్లాల అభివృద్ధి శాఖ ఉద్యోగుల శిక్షణ కార్యక్రమాన్ని గత వారంలో ప్రారంభిస్తూ చెప్పారు. మొక్కల పెంపకం కృషి ఫలితంగా తెగుళ్ళను నిరోధించే శక్తి గల గోధుమ, వరిధాన్యం, మేలురకం మానెగింజలు, ప్రత్తి గింజలు, చెరకు విత్తనాలు యిప్పుడు దేశంలో పుష్కలముగా లభిస్తున్నాయని ఆయన అన్నారు. ఈమేలురకం విత్తనాలవల్ల రైతుకు వచ్చే ఫలసాయం 10 నుంచి 15 శాతం వరకూ పెరిగినదనీ సమీచిత వ్యవసాయ ప్రక్రియలు అనుసరిస్తే పంట పెరుగుదల యింకా హెచ్చుగ లదనికూడా ఆయన చెప్పారు.

## సరిహద్దుల రక్షణే భారత రక్షణ విధానం

### కేంద్ర మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఉద్ఘాటన

పూనా, ఆగస్టు 5

నిటికాంగ్రెసు కమిటీ అధ్యర్యాన నిన్న యిక్కడ జరిగిన సమావేశంలో రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ మాట్లాడుతూ దేశ సరిహద్దులను శక్తి కొలది పరిరక్షించుకోవటమే భారత దేశపు రక్షణవిధానమని పేర్కొంటూ చీనా, పాకిస్థాన్ దేశాలు దురాక్రమణ జరుప ప్రయత్నిస్తే భారత దేశం దానిని బలప్రయోగంతో యెదుర్కొనగలదన్నారు. శాంతిని అభిలషించే దేశంగా వున్న భారత దేశం చీనా-ఇండియా సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న ఉద్దేశంతో వున్నదని యిది లొంగుబాటు పద్ధతికాదని ఆయన చెప్పారు. తన విదేశాంగ విధానం వల్లను ఇండో చీనా సరిహద్దు వివాదం వల్లను చీనా యేశాత్రు అయిందని కేంద్రమంత్రి శ్రీ మీనన్ అన్నారు.

## ప్రభుత్వ ప్రెస్ సిబ్బందికి త్వరలో గృహవసతి

### గవర్నమెంట్ ప్రెస్ ఉద్యోగుల సభలో లఘుపరిశ్రమల మంత్రి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 5

గవర్నమెంటు సెంట్రల్ ప్రెస్‌లో యేర్పాటుచేయబడ్డ 2 వ షిఫ్టు సౌకర్యాన్ని కొనసాగించుటకు తాము [illegible] పూనుకొనామని యీ సందర్భంలో [illegible] కార్యక్రమాలను కొలది రోజుల [illegible] జరిగిందని రాష్ట్ర పరిశ్రమల మంత్రి డా॥ యం. ఎస్. లక్ష్మీనర్సయ్య నేడు యిక్కడ చెప్పారు.

ఐ.ఎన్.టి.యు.సి.కి అనుబంధం చేయబడ్డ ప్రభుత్వ ప్రెస్ ఉద్యోగుల సంఘ ప్రతినిధుల సమావేశం నేడిక్కడ ప్రశాంతగిరి కోఠీలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనర్సయ్య ఉపన్యసించారు.

శ్రీ జి. సంజీవరెడ్డి ఎం. ఎల్. ఏ. సమావేశానికి అధ్యక్షత వహించారు. పరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనర్సయ్య ప్రసంగిస్తూ షిఫ్టు పనికి నియోగించబడ్డ పనివారు కష్టించి పనిచేసి అది ప్రమోజనకారి అన్న అభిప్రాయాన్ని కలుగచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రెస్ సిబ్బందికి చెందిన రెండు యూనియన్‌లుగా యేర్పడడటం తమకు సంతృప్తికరంగా వున్నదని ఆయన చెప్పారు. ఐ. ఎన్. టి. యు. సి. ఎ. పి. టి. యు. సి.కి చెందినవారు ఒకే యూనియన్‌గా యేర్పడగలవని ఆశిస్తున్నామన్నారు.

ఎర్రగడ్డలోని 30 యకరాల స్థలములో ప్రభుత్వం ప్రెస్సుకు పెద్ద భవనము నిర్మించటానికి పూనుకొన్నదని యీ సందర్భంలో రూ 25 లక్షలు ఖర్చుపెట్టిందని పరిశ్రమల మంత్రి పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణం పూర్తి అయిన తర్వాత యివ్వబడు పేర్లేరు ప్రాంతాలలోవున్న ప్రభుత్వ ప్రెస్సులను (నవీన పరికరాలతో) అమర్చటం జరుగుతుందని అన్నారు. ఆయన.

.....

## 40 మెగాటన్నుల బాంబు పరీక్ష

ఉప్సలా (స్వీడెన్) ఆగస్టు 5

రష్యా నేటి ఉదయం వాతావరణంలో రెండవ భారీ అణు సాధనాన్ని ప్రయోగించిచూచింది. ఇది 40 మెగాటన్నులు అనగా 40 మిలియన్ టన్నుల టి. ఎన్. టి.కి సమానమైనదని ఇక్కడి సిస్మాలాజికల్ ఇన్‌స్టిట్యూట్ వర్గీకరించింది.

గత ఆరువారాలు కాలంలో రష్యా అణు పరీక్షలు జరిగిన స్థలంలోనే యిప్పుడు ఈ పరీక్ష జరుపబడిందట.

# లఢక్‌లో సరిహద్దు పరిస్థితి క్లిష్టంగానే ఉన్నది

## ఐనా చైనాతో యుద్ధప్రమాదం లేదని ప్రధాని నెహ్రూ తలంపు

### నేడు లోకసభలో లఢక్‌పై శ్వేతపత్రం సమర్పణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5

లఢక్ సరిహద్దు పరిస్థితి ఇంకా క్లిష్టంగానే ఉన్నదని, అచట ఘర్షణలు జరిగే ప్రమాదం లేదని ఏఒక్కరు గ్యారంటీ ఇవ్వలేదని ప్రధానినెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో చెప్పారని తెలుస్తున్నది.

తాము యుద్ధప్రమాదం లేదని చెప్పజాలకున్నా చైనీయులు భారత దేశంతో యుద్ధాన్ని కోరుతున్నారని మాత్రం తాము తలచడంలేదని ప్రధాని నెహ్రూ ఈ సమావేశములో తెలిపారట.

లఢక్‌లో పరిస్థితి సంతోషకరంగా లేకపోయినా చైనీయులు మన సైనికులతో ఘర్షణ పడనిది ఏమాత్రము ముందుకుపోలేదని ఆ విధంగా సరిహద్దులో సైనిక యేర్పాట్లు స్థావరాల నిర్మాణం చేయబడిందని కాంగ్రెసు ఎం.పి. లకు నెహ్రూ హామీ ఇచ్చారట.

ఈమధ్య భారత ప్రభుత్వం చైనాకు పంపిననోట్‌లో చైనా భారత దేశానికి వ్రాసే ఏ లేఖల గూడా భారతప్రభుత్వానికి అందివ్వకముందు ప్రచురించరాదని, భారతప్రభుత్వము గూడా అదేవిధంగానే చేయగలదని తెలిపినటుల నెహ్రూ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశములో తెలిపారట. పాకిస్థాన్ మన ప్రస్తావిస్తూ ఈసమావేశంలో ప్రధాని అది ఇండియా-చైనాలమధ్య యుద్ధం జయబడేలాగని కోరుతున్నదన్నారు. ప్రధాని నెహ్రూ 1947 నుండి ఇండియా-చైనా సంబంధాలు ఎలాఉన్నాయో ఈ సమావేశంలో సమీక్షించారు.

ప్రధాని నెహ్రూ లోకసభలో లఢక్ పరిస్థితిపై ప్రకటన చేయనున్నందున దీనిని తర్వాతపార్టీచర్చింపవచ్చని అన్నారట. భారతప్రభుత్వం లఢక్ ప్రాంతంలో రోడ్లను నిర్మించి రాకపోకల సౌకర్యాలను రక్షణ అవసరాల దృష్ట్యా పెంపొందించిందని సరిహద్దులో సైనిక స్థావరాలను గస్తీ కేంద్రాలను విరివిగా ఏర్పరచి తగు జాగరూకతల తీసుకోవడంవల్లనే చైనీయులు ఇంకా ముందుకు చొచ్చుకొని రావడం సాధ్యంకావడంలేదని వివరించారట వీరు ఈ సమావేశంలో. ఎం.పి. భార్గవ లఢక్ పరిస్థితి ఈకార్యవర్గ సమావేశంలో చర్చకు తెచ్చారట. కొందరు ఆసరిహద్దుప్రాంతంలో ప్రజలను నివాసం కల్పిస్తే బాగుంటుందన్నారట. దానిపై నెహ్రూ అక్కడి పరిస్థితి వివరించి అచ్చట నివసించదలిచేవారు ఎదుర్కొనవలసిన ఇబ్బందికర స్థితుల చెప్పారట. రేపు లోకసభ ప్రశ్నోత్తరాల సమయము బాగానే వస్తాని లఢక్ పరిస్థితిపై ఒక ప్రకటన చేయగలరు.

### త్యాగి రాజీనామా, ఇతర అంశాలు

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ప్రధాని నెహ్రూ అధ్యక్షతన నేడు 90 నిమిషాల సేపు సమావేశమైంది, దీనిలో మహావీర్ త్యాగి పార్టీ కార్యవర్గానికిఇచ్చిరాజీనామా అంగీకరింపబడి కార్యవర్గ సమావేశాలకు ఆతన్ని ప్రత్యేక ఆహ్వానితునిగా పిలువ నిర్ణయించబడింది. శ్రీ హనుమంతయ్య ఎం.ఎల్. ద్వివేది, ఎం.పి.

## భారత కార్మిక మహాసభ మూడురోజుల సమావేశం

### సమ్మెలు, లాకౌట్లు, పనిమానివేత నివారణపై పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ఈ వారం ఢిల్లీలో సమావేశంకాగల భారత కార్మిక మహాసభ ఇరువదవ సమావేశములో పారిశ్రామికసంబంధాలు ముఖ్యంగా క్రమశిక్షణా నిబంధనావళి అమలు, పనిమాని వేతనాలను తగ్గించేందుకు ఇంకా తీసుకోవలసినచర్యలు చర్చకు రాగలవు.

ఆగస్టు 7వ తేదీన ప్రారంభమయ్యే ఈ మహాసభ 9 వ తేదీ వరకు జరుగుతుంది. దానికి ప్రభుత్వం కార్మికులు మరియు యజమానుల ప్రతినిధులు హాజరవుతారు. కార్మిక ఉద్యోగకల్పన మంత్రి శ్రీ నందా ఈ సభలకు అధ్యక్షత వహిస్తాడు. సమ్మెలు లాకౌట్లు పనిమానివేతల తగ్గింపునకు తాము చర్యలు తీసుకోవాలని ఈ మధ్య కేంద్ర కార్మికమంత్రి యజమానులను కార్మికులను కోరారు. క్రమశిక్షణతో ఉత్పత్తికి భంగకరంకాని విధంగా వ్యవహరించాలన్నారు. వీరు చేసిన ఈ సూచనలు గూడా ఈ సభలో పరిశీలనకు వస్తాయి.

## అణుబాంబు తయారీకి చైనా కృషి

తైపెహ, ఆగస్టు 5

అణుబాంబు తయారీకై చైనా కొనసాగిస్తున్న పరిశోధనలు చాలా మేరకు అభివృద్ధిని సాధించాయని చైనా విదేశాంగ మంత్రి మార్షల్ స్విస్ రేడియోకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

చైనా అణుశక్తి శాంతియుత ప్రయోజనాలపై గూడా పరిశోధనలు సాగిస్తున్నదట.

# అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి

## నైవేలి విద్యుచ్ఛక్తి యూనిట్‌కు ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్రపతి ఉద్ఘాటన

నైవేలి, ఆగస్టు 5

జాతీయ సమైక్యతకు ఐక్యతా భావం వృద్ధిపొందడానికి దేశంలోని అన్ని ప్రాంతాలు సమతూకంగా అభివృద్ధిచెందడం అవసరమని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడ ప్రకటించారు.

దేశంలో ఏ ఒక్క ప్రాంతం తన పట్ల చిన్నచూపు చూడబడుతున్నదని అభివృద్ధికి తోడ్పాటు లభించడంలేదని భావించేస్థితిలో ఉండరాదు. దేశపు ప్రతి భాగానికి బలాన్ని పుష్టిని జాతీయ సంపదను అదాయాన్ని పొందే హక్కు ఉన్నదిఅని రాష్ట్రపతి నొక్కి చెప్పారు.

నైవేలి థర్మల్ విద్యుచ్ఛక్తి కర్మాగారములో 60 మెగావాట్ యూనిటుకు నేడురాష్ట్రపతి లాంఛనప్రాయముగా పారంభోత్సవం చేశారు.

నైవేలి లిగ్నైట్‌ను సేలం ఇనుపరాయిని ఉపయోగంలోనికి తేవడానికి త్వరలో దక్షిణభారత మందు ఒక ఉక్కు కర్మాగారం ఏర్పడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఆధునిక వాగరికతకు విద్యుచ్ఛక్తి చిహ్నం. నేడు మనదేశపు నివాదం పంచాయతీలు, విద్యుచ్ఛక్తి కావాలని. ఒకప్పుడు "సోవియట్ యూనియన్ మరియువిద్యుచ్ఛక్తి" అనేనినాదము రష్యాలో ప్రాచుర్యంలోఉండేది అని వీరు తెలిపారు.

"మనదేశంలోని లక్షలాది ప్రజల అభివృద్ధికి పారిశ్రామికీకరణ అత్యంతావశ్యకం. దారిద్ర్యం నిర్మూలింపబడితేనే ప్రజలు సుఖంగాజీవించగలరు ప్రజలలో ఉన్న అసంతృప్తి అశాంతి నశిస్తుంది" అని రాష్ట్రపతివివరించారు

.....

## ఖాదీయాగంజ్ రైల్వే స్టేషన్ దోపిడి

### సాయుధ దుండగుల చర్య

ఫరుఖాబాదు, ఆగస్టు 5

ఇక్కడికి పదిహేనుమైళ్ల సమీపములో గల ఖాదియాగంజ్ రైల్వే స్టేషన్‌పై పాయుధులు కొందరు దాడిచేసి రైల్వేసిబ్బందినికొట్టి అందుగల డబ్బును దోచుకున్నారు. రైలు స్టేషన్‌ను దోచుకున్న తర్వాత ఈ సాయుధముఠా రైల్వే క్వార్టర్లపై పడి అందుగల స్త్రీలను పిల్లలను హింసించి వస్త్రాలను ఇతర సామగ్రిని దోచుకున్నారట. ఈ సంఘటన మూడవతేదీ రాత్రి జరిగింది.

## జాగృతి దీపావళి కథల పోటీ

విజయవాడ, ఆగస్టు 5

ఈయేడుకూడా జాగృతి దీపావళి కథలపోటీలుజరుగనున్నాయిసాంఘిక కథలకు రు. 50, 40 బహుమతులు

మాధుర్ నేటి సమావేశంలో లేవనెత్తిన మూడు అంశాల పరిశీలన వల్లే సమావేశానికి వాయిదా వేయబడింది. ఇవి రైల్వే ప్రమాదాలు, ఎ.ఐ.ఆర్. భాషా విధానం, అడ్డిల రిటైర్‌మెంట్ జాబితాకు సంబంధించినవి అడ్డిల రిటైర్‌మెంట్ జాబితాన్ని 60 నుండి 62 కు పెంచే ప్రతిపాదనను మాధుర్ విమర్శించాడట.

లోకసభలో కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ చీఫ్ విప్‌గా ఎస్. ఆర్. పాణే రాజ్యసభలో కాంగ్రెస్‌పార్టీ డిప్యూటీ చీఫ్ విప్‌గా ఆర్.ఎస్. దూగార్ తిరిగి నామినేట్ చేయబడినారు.

# నేడే పార్లమెంటు వర్షాకాల సమావేశం

## వరదలపరిస్థితి, దుర్మార్గ రైలుప్రమాదంపై నేడే మంత్రుల ప్రకటనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ఆరువారాల విశ్రాంతి తరువాత తిరిగి రేపటినుండి పార్లమెంటు సమావేశం ప్రారంభమవుతున్నది. ఈ సమావేశము సెప్టెంబర్ 6లేక 7వ తేదీ వరకు కొనసాగుతుంది.

పార్లమెంటుయొక్కవర్షాకాలసమావేశంలో రైలు ప్రమాదాలు లఢక్ పరిస్థితిపై ప్రతిపక్ష సభ్యులు చర్చకు తేగలరు రేపు ప్రధాని నెహ్రూ ఇండియా చైనా సరిహద్దు వివాదంపై శ్వేతపత్రాన్ని సమర్పిస్తారు. అంతర్జాతీయ పరిస్థితి లేక లఢక్ పరిస్థితిపై చర్చకు ఇంకా ఎట్టి తేదీ నిర్ణయింపబడకున్నా ఇందుకయి ఒక తేదీ నిర్ణయము జరుగుతుంది. 78గురిని బలిగొన్న దుర్మార్గ రైలు ప్రమాదంపై రేపురైల్వేలమంత్రిదార్ స్వర్ణసింగ్ ఒకప్రకటన చేయగలరు.

రాజ్యసభలో కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం దేశంలోని వరదల పరిస్థితిపై ఒక ప్రకటన చేస్తారు.

ఆర్థికమంత్రి పార్లమెంటు ఉభయ సభలలో ఇటీవలి తమ పర్యటన విదేశాల పర్యటనపై ప్రకటనచేస్తారు. ఈ ప్రకటనల తర్వాత పార్లమెంటు గత సమావేశంలో ప్రవేశపెట్టబడిన అధికార బిల్లుల చేపట్టబడుతుంది.

ఆగస్టు 7, 8 తేదీలలో రాజ్యసభలో పెద్యూల్డు తెగలపై థేంక్ కమిషన్ సమర్పించిన రిపోర్టు చర్చకు వస్తుంది. ఆగస్టు 8 న రామస్వామి ముదలియార్ కమిటి నివేదికగూడా చర్చకు రాగలదు. ఇప్పటి వరకు 26 ప్రభుత్వ బిల్లులు, ఇందు 18 కొత్తవి చర్చకు తేబడుతాయని తెలువబడింది. పార్లమెంటు ఈ సమావేశము సెప్టెంబర్ 6లేక 7 వ తేదీ వరకు కొనసాగుతుంది.

## లండన్‌లో కెన్యామంత్రి అదృశ్యం

లండన్, ఆగస్టు 5

బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదించుటకు ఇక్కడికి వచ్చిన కెన్యామంత్రులలో ఒకరగు తేమ్స్‌నదిలోకెగాన ఆర్థికమంత్రి నిన్నటి నుండి అదృశ్యమైయుకుండా పోవడముతో ఈతన్ని వెదకడానికయి పోలీసులు నియోగించబడినారు. బ్రిటిష్ వలస మంత్రి మరియు కామన్‌వెల్త్ డంకన్ సాండ్స్‌తో సంప్రదింపులకు తిరుగు మరోసల్లుగుకెన్యామంత్రుబుధవుమ్య ఇక్కడికి వచ్చారు.



జాతి డాక్టర్ లుఖ్మాన్ తన విద్యలో అపార నైపుణ్యము కలవారు

## శ్రీ ఎం. ఏ ఖాదర్ (అడ్వొకేటు)

రెడెడెన్స్ "గేలాన్" మూసాబ్ కాలాబ్ (అకీను హైదరాబాద్ ఆబిడ్‌రోడ్ గ్రామర్ స్కూల్ ఎదురు)

ఇట్లు వ్రాయు చున్నారు 1942 వ సంవత్సరం నుండి నేటి వరకు భారతదేశపు ప్రఖ్యాత వైద్య పరీక్షా నిపుణులచే కండ్ల పరీక్ష చేయించుకొంటిని వారు ఎన్నికచేసిన కంటి అద్దములు వాడుచు వచ్చితిని కాని నా అభిప్రాయములో డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్‌గారు తన విద్యలో అపార నైపుణ్యము కలవారు. నేను వీరి విషయమై డాక్టర్‌గారి నేత్ర పొందిన వారి పరిచయస్తులు స్నేహితుల ద్వారా గొప్పలు విని వ్రాయుటలేదు. నేను సొంతంగా వారి విషయమై చాలా దినములు అనుభవముపొంది ఇది వ్రాసి నాను (ఎందుకన శ్రీ అడ్వొకేటు గారు సుమారు 8 మాసములు డాక్టర్ లుఖ్మాన్ గారి చే తన నేత్ర పరీక్ష చేయించుకొని ఒక కంటిజోడు తీసికొనిరి దాని నిని ఇప్పటి వరకు వాడుచున్నారు.)

(మేనేజర్ డాక్టర్ లుఖ్మాన్)

సం॥ ఎం. ఏ. ఖాదర్

తేది. 1-7-62

నోట్:-

మీరు మీ కంటి దృష్టికై కంటిజోడుకై సాయంకాలం 5 నుండి 9 గంటల రాత్రి వరకు దేశపు ప్రఖ్యాత నేత్రవిశారదుని నివుణుని చేతనే పొందండి.

అడ్రసు:- నిజాంషాహి రోడ్ ఫోన్ నెం: 5 41 హైదరాబాద్

---

18 వ సంయుక్త వారం!

విజయా వారి

# గుండమ్మ కథ

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, వాణిశ్రీ, రావు, జమున, యస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

నిర్మాతలు:

వాగిరెడ్డి మరియు చక్రపాణి.

దర్శకత్వం:

కె. కామేశ్వరరావు బి. ఏ.

—: ఒకే పర్యాయము :—

ప్రభాత్ - హైదరాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30.

అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

9 వ వారం: రామా- వరంగల్

—విజయ విడుదల.

---

## బొమ్మలు, ఆటవస్తువుల నమోనాల పోటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 5

అఖిల భారత దేశీ వృత్తుల బోర్డు బొమ్మలు, ఆటవస్తువుల నమోనాల పోటీ ఒకటి నిర్వహిస్తున్నది. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చే నమోనాలు ఈ పోటీకి స్వీకరించబడతాయి. ఈ బొమ్మలూ, ఆటవస్తువులు దేశంలో దొరికే వాగితవు గుజ్జు, మట్టి, గుడ్డలు, కెర్రు, తీగ, రంపపొట్టు మొదలైన వాటిలో తయారు చెయ్యాలి. విదేశీ బొమ్మలు, ఆటవస్తువుల అనుకరణలు ఈ నమోనాల పోటీకి స్వీకరించబడవు. పోటీలో ఉత్తమమైనవిగా నిర్ణయించబడిన వాటికి బోర్డు మెరిట్ సర్టిఫికేట్లు ఇస్తుంది. అంతే కాకుండా వీటిని ఆయా విక్రయ కేంద్రాల వారు అమ్మివేతారు.

పోటీకి వచ్చే నమోనాలకు కొంత మంది నిపుణులు కలిసి వాటినిర్మాణం, అవి తయారు చేయడానికి ఉపయోగించిన పదార్థం, ధరలు మొదలైన అంశాలన్నీ పరిగణనలోకి తీసుకొని ఉత్తమమైన వాటిని నిర్ణయించడం జరుగుతుంది. విజ్ఞానప్రబోధాత్మకంగా ఉండే నమోనాలకు ప్రత్యేక ప్రాధాన్యము ఉంటుంది.

ఆటవస్తువులు రెండు తరహాలుగా ఉండాలి; వయోజనులకు, వినోద యాత్రికులకు ఆకర్షకంగా వుండే జాతవద తరహా ఆటవస్తువులు. రెండవ రకం పిల్లలకు మాత్రమే ఉద్దేశించిన ఆటవస్తువులు.

పోటీకి నమోనాలు ఆగస్టు 31 వ తేదీలోగా బోర్డుకు పంపుకోవాలి.

---

## శ్రీనకదుర్గ కళాసమితి వార్షికోత్సవం

విజయవాడ, ఆగస్టు 5

శ్రీకనకదుర్గ కళాసమితి వార్షికోత్సవము గత నెల 29 న యిక్కడ పటమేస్ పామహాల్‌లో జరిగినది.

ఈ సమావేశానికి అధ్యక్షతవహించవలసిన ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ శ్రీ డి. వరదరాజ కారణాంతరాలవల్లరానిచో ఇంగా దక్షిణరైల్వే విజయవాడ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ సి. పరమేశ్వరన్ అధ్యక్షతవహించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ మాంజేటి రామమోహనరావు సభికులకు స్వాగతము చెప్పారు.

శ్రీ పరమేశ్వరన్ మాట్లాడుతూ త్యాగరాజ సంగీతానికి గొప్ప సేవ చేశారని, ఆయన నోటి నుండి వెలువడిన ప్రతిమాట ఒక కృతిగా రూపొందినదని ప్రచారమైనవని చెప్పారు.

సంగీత, వాద్య వాట శాలను ప్రోత్సహిస్తున్న కళాసమితి సేవను ఆయన ప్రశంసించారు. జాతి, మత, రాష్ట్ర విభేదాలు లేకుండా అన్ని ప్రాంతాలనుంచి కళాకారులను ఆహ్వానించి వారి కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి అవకాశమివ్వడంద్వారా కళాసమితి చక్కని సేవ చేస్తున్నదని శ్రీ పరమేశ్వరన్ చెప్పారు

ఈ ఉత్సవ సందర్భంలో ప్రచురించిన సావనీర్‌ను "రార్మికరత్న" శ్రీ కారుమంచి వెంకటసుబ్బయ్య చౌదరి ఆవిష్కరించారు. ఆ సందర్భంలో ఆయన శ్రీ కనకదుర్గా కళా సమితి వారు ఒకవేల ఆరంభే కార్యక్రమాల ఖర్చును తాను భరించుతానని చెప్పారు.

సభ జయప్రదంకావాలని కోరుతూ మద్రాసు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ శాఖా మంత్రి శ్రీ యం. ఆప్పారావు, శ్రీ సుందరలాల్ నహతా, శ్రీ వి.ఆర్. జి.కె యం. ప్రసాదు పంపిన సందేశాలను శ్రీ సి. చక్రవర్తి చదివారు. శ్రీ కె. నరసగౌడు రాలేనందుకు విచారం వ్యక్తపరుస్తూ ఒకసందేశము పంపారు.

సమితి కార్యదర్శి శ్రీ జి. కృష్ణమూర్తి అభినందనలతో సభ ముగిసింది.

సభానంతరం కుమారిఉమ, కుమారి మహేశ్వరిల భరత నాట్య ప్రదర్శన జరిగింది. (మా.వి.)

---

## కడపజిల్లాలో సర్వోదయ మండలి ఏర్పాటు

కడప, ఆగస్టు 5

అనంతాశ్రమంలో కడపజిల్లాలోక సేవకుల సమావేశము గతనెల 31 వ తేదీ పాయంత్రం (ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యదర్శి) ఆధ్వర్యమున జరిగెను. శ్రీ వి.వి.చారి అఖిల భారత సర్వసేవాసంఘం ఉద్దేశములు ప్రాథమిక సర్వోదయ మండలుల యేర్పాట్ల ఆవశ్యకత, జిల్లా సర్వోదయ మండలి యేర్పాట్లు గురించి, భూదాన, గ్రామ దాన లక్ష్యములను గురించి వివరముగా తెలియజేసిరి. లోకసేవకుల గురించి "సత్యాహింసల మీద విశ్వాసము కలిగి కుల మత భేదములను పాటించక రాజకీయములకతీతముగా మెలగి లోకనీతిని స్థాపించుట వలనే ప్రపంచమునకు నిజమైన స్వాతంత్ర్యమును చేకూర్చ గలదని" వారు చెప్పారు.

పిమ్మట కడపజిల్లా సర్వోదయ మండలిని ఈ క్రింది వారితో ఏర్పాటు చేయడమైనది:

శ్రీ వి. వీరవారాయణరెడ్డి కన్వీనర్, శ్రీ కె. శేషవర్మ, కె. బాలముదెయ్య, కె. నరసింహులు, వి. వీరబ్రహ్మం, ఎ.ఎల్. నరసింహులు, టి. వి. బాలమునిరెడ్డి, కె. మునుస్వామి, డి. పురుషోత్తం, బి.కె. రామారావు, సభ్యులు.

అఖిలభారత సర్వసేవా సంఘ ప్రతిపత్తినిధులుగా శ్రీ ఆర్.కె. రాక్ గారిని తూర్పుజిల్లా ప్రతినిధిగా ఎన్నుకొనిరి.

శ్రీ రాఘవన్‌జీ సన్మానం

ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ డైరెక్టరు శ్రీ వి.వి. రాఘవన్‌గారికి సన్మానము చేయుటకు తిరుపతిలో ఏర్పాట్లు జరుగుచున్నవి. ఈ సన్మాన సందర్భంలో ఒక సన్మానసంచిక ప్రచురించుటకు ఏర్పాట్లు జరిగినవి. తుదికింది వారితో సంపాదకవర్గము ఏర్పడినది:

శ్రీ వి.వి. చారి అధ్యక్షులు, శ్రీయులు ఆర్.కె. రామ్, బి.కె. రామారావు, కె. వెంకట రాముడు. సభ్యులు: శ్రీ వి. వీరబ్రహ్మం-సంచాలక్.

---

ఐర్లండులోని భారత రాయబారి శ్రీ ఎమ్. సి. చాగ్లాచే అధికార పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ఐర్లండులో భారత రాయబారిగా నియమితులైన శ్రీ ఎమ్. సి. చాగ్లా ఆగస్టు 2 వ తేదీన డబ్లిన్‌లో ఐర్లండు అధ్యక్షునకు తమ నియామకపత్రాలు సమర్పించారు.

---

# 'ధూర్జటికవి- శ్రీ కాళహస్తీశ్వర శతకము'

శ్రీ పి. సత్యనారాయణ

ఆదికవి నన్నయ మొదలుగా ఆంధ్రకవుల వరకు నందరో మహాకవులు తమ చిత్రవిచిత్ర కవితా సుమనుమములచే ఆంధ్రకవితా మతల్లికి చక్కని పన్నెత్తిన్నులు చేకూర్చిరి. వారు వారు తమతమరచించిన కవితా మార్గములు వేరు వేరుగా నుండినప్పటికీ అందరి సర్వస్వతిని తీర్చి దిద్దడమునయెడి ధ్యేయము మాత్రము అందరిది ఒకటిగానే ఉంటూ వచ్చినది. నన్నయ మహాకవి వైష్ణవ మత ప్రచారార్థమై భారతమును తెనుగీంచిన, కవిబ్రహ్మ తిక్కన అద్వైతమును ప్రబోధించి నాడు. పోతన కవీంద్రుడు శ్రీరామ చంద్రుని కంకితముగా భాగవతమును అంధ్రీకరించిన, మధ్యయుగమునందు వెలసిన కవిచంద్రు లెందరో తమ కాలపు ఏలికల యనుగ్రహ ప్రాప్తిని మనములందిడుకొని వారల కంకితములుగా దివ్యమైనట్టి కావ్యముల సృష్టించి ఆంధ్ర సారస్వతమునకు అపూర్వ సేవ లొనర్చి కృతకృత్యులైరి.

నన్నయ భట్టారకుడు తన కృతిని రాజరాజునకు అంకిత మీయగా తరువాత తిక్కన తన భారతమును హరిహర నాథుని కర్పించినాడు. పోతనయు తిక్కన మార్గమునే త్రొక్కి తన భాగవతమును "కర్ణాట కిరాట కీచకులకు" గాక శ్రీ రామమూర్తి చరణార విందములకే సమర్పించుకొనినాడు. అట్టివారిలో "నీకుక్ గాని కవిత్వ మెవ్వరికి నేనీనంచు మీ దెత్తి తిక్" అని మానవమాత్రునకు తన కావ్యమును ఇచ్చుటకు సమ్మతింపక శ్రీ కాళహస్తీశుని చరణ కమలములకే సమర్పించుకొని కృతార్థుడైన ధూర్జటి కవి ఒకడు.

ధూర్జటి కవి కృతులు రెండే దనప్పటికిని ఆంధ్ర సారస్వతమున నవి అత్యున్నత స్థానమును ఆక్రమించి యున్నవన వచ్చును. అందు ఒకటి శ్రీకాళహస్తి మాహాత్మ్యము రెండవది ప్రస్తుత తర్పణీయుడగు ప్రకృతము శ్రీ కాళహస్తీశ్వర శతకము.

ధూర్జటి కవి ఆంధ్రభోజనబిరుదాంకితుడైన శ్రీకృష్ణదేవరాయల వారి అష్టదిగ్గజములైన మహాకవులలో నొకడుగా పరిగణింపబడి, "స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కులకేల గల్గెనో యతులిత సాధురీ మహిమో" యని తన యొక్క ప్రతిభా విశేషములను ఆంధ్ర భోజునిచే ప్రశంసింప జేసికొనినాడు. శ్రీకృష్ణరాయల ఆస్థాన కవులలో నొకడుగా చెలసిన యీకవి శ్రీరాయలవారికి అంకితముగా నొక్క కావ్యమునైన రచించుటకు కారణమేదియైయుండెనో తెలియకుండా యున్నది. రాయలచే ఆదరణీయుడై యుండి కూడా "రాజాల్మత్తులు వారికిసేవ నరకప్రాయంబు" అనియు, "నిత్యేశుం బల్పిన రాజకీటములనే ప్రార్థింపగా నోప" అనియు "రాజ్ఞశేణికి దాసులై నిరుల గోరంజేరగా సౌఖ్యమో" అనునట్టి భావములు వెలిబుచ్చినందున నీతడు రాచవర్గములను ఏవగించుకున్నట్లు స్పష్టమగు చున్నది.

ధూర్జటికవి విరక్తితమైన యీశతకమును ఒక పర్యాయము పఠించిన ఇందు ధూర్జటికవి ప్రకటించుకొనిన ఆతని ఆత్మ విచారము, శ్రీ కాళహస్తీశునిపై గల ఆతని అకుంఠితభక్తి ఆతనిలో జనించిన జ్ఞాన వైరాగ్యములు గంభీరమైనట్టి భావార్థములు మనకు గోచరములగును. నిరంతరము "వారవనితా జనతా ఘనకాళహస్తి" సంతత మధురా ధరోదిత సుధారస ధారల గ్రోలిన" ఈ ధూర్జటి కవి ఆత్మీయముగా నింతటి గొప్ప విరాగిగా రూపొందుటకుగల కారణ మేదియైయుండెనో తెలియదు.

"క్షితిబాధోత్తమ సత్కవీశ్వరుడు వచ్చెన్ మిమ్ములం జూడగా నతదేమేటి కవిత్వ వైభవిని సద్యః కావ్య నిర్మాతక త్రుతిభల్మంతివి తిట్టు పద్యములు చెప్పంజాల దైవకోపమునుం గ్రతమే మాచెవ బొమ్మటందు రధములా"

అని క్షితిబాధులు తన యెడల కనబరచిన ఉపేక్షచే నితడు వారిపై విసిగి విరాగియయ్యెనా యను భావ మొకటి స్ఫురించు చున్నది.

ధూర్జటి కవి శాలమాజాటి ఆస్థాన బాధీకుడెవరో ఈకవిని బాధించినట్లు కానవస్తున్నది. తత్కారణముగా నీతడు "రాజన్నంతకు బోవు నా కృపయు ధర్మంబు" అనియు "రాజ శబ్దము ఛీఛీ జగాన్మంకరమునం దొల్లా" అనియు వారిని దూషించినట్లు వ్యక్తమగు చున్నది.

సంసార దురితముల చానీ దైవ సాక్షాత్కారమును బడయుటకు ఆత్మ విచారమే అనన్యమైనట్టి సాధనమని బుధజనులు పలుకుదురు. మానవుడు తానొనరించిన దోషముల నన్నియు భగవన్నామస్మరణమున వెల్లడి జరచి తిన పనోవాక్కాయ కర్మలను నిర్మలముగా నొనర్చుకొనవలయు ప్రధమకర్తవ్యమని తీవ్రజ్ఞుల యభిమతము ధూర్జటి కవి గూడా ఇట్టి కోవకు చెందిన వాడనిచ్చునట. "కామిగాక మోక్షకామిగాడు" అని పేరున కవి నుడివిన పట్టుల ధూర్జటి అదిలో తన అసాధారణ పాండితీగరిమనే రాజోత్తముల మెప్పించి వారిచే మహారాజ భోగములు ననుభవించినట్లు "వారిచ్చు నంభోజాక్షి చతురంతయాన తురగీ భూపాదులుల్" అని నుడివినందున స్పష్టమగుచున్నది, అన తరము ఆధ్యాత్మిక పరివర్తితుడై రాజభోగముల నన్నింటిని విసర్జించి తన పేరములన్నియు శ్రీ కాళహస్తీశుని సమక్షమున నిశే దించుకొని పునీతుడైనట్లు విదితమగుచున్నది. "కల్లిందరండ్రియు, అలంబిడ్డలు ఒక్కటేమిటి సమస్త ప్రపంచమే మిథ్య అనియు ఒక్క శ్రీ లక్ష్మీపతి పేని శాంఘియుగళుండెగా సత్య మనియు ప్రకటించినాడు.

"కాయల్గాచె వధూ నఖాగ్రములచే గాయంబు, వక్షోజముల్ రాయత్రాపడెరోమ్ము మన్మథ విహార క్లేశ విభ్రాంతిచే ప్రాయం బాయెను బట్టగట్టెదల చెప్పన్ రోత సంసారమే కేతుంజాల విరక్త కేతుగదలో అవ సంసారమ సందలి నిస్సారమును విరించి తనను విరక్తునిగా కేతువలసిన దని శ్రీ కాళహస్తీశుని ప్రార్థించినాడు. ఇంద్రియమను సమదాయమును మిక్కిలి బలిష్ఠమైనదట అని "కామిసీ జనముల శాసించుర్యారు సౌఖ్యంబులన్ రోసి రోయు" పట "పుత్రమిత్ర జన సంపద్భ్రాంతి కాంతాలతన్ రోసి రోయు"నట: "ఖుర్మాకట్టమ సిద్ధింతి నన్ జానదీరదటా" నిరూఢ క్రోధమున్ సర్వలోకమ్ముల ప్రమింగినను మానదట' అని మన్మథవృత్తినిగూర్చి వికదీకరించినాడు. "అంతా సంకయమే శరీరమోని భావించినాడు "లోనం తా దుఃఖభరం పరాన్వితమో" అని జాపోయినాడు "మేనంతాభయ భ్రాంతమే'నని చింతిల్లినాడు. "మెనకన్నుండట వచ్చు దుర్మరణముల్ వీక్షింప భీతయ్యెడున్" అని భీతిల్లినాడు. "నను నే జాడగ జా విధుల్లలితయా జ్ఞాన్ కేధయంబయ్యెడున్" అని భయవిహ్వలుడయినాడు. "చెనుగుల్ కొందరు కూడి చేతుగ పనుల్ చీకట్ల దూరంగ బాల్పడితిన్" తత్ఫలితముగా వనుని వొల్లనని నీయల్లుండ వెడలద్రోతి నను, చివరకు "నీదగుచూలు పట్టుకొని నీ వేలాడుదున్" అని కాళహస్తీశుని నమక్షమున తన దోషా దోషములు నన్నింటిని నివేదించుకొనినాడు.

"పరిశీలించితి మంత్ర తంత్రములు చెప్పన్వింటి సాంఖ్యాది యోగ రహస్యంబులు వేదశాస్త్రములు పఠ్కాణించితిన్" అని తిలలో గల విజ్ఞాన సరస్వస్వమునంతయును కాళహస్తీశునకు వెల్లడించి "నుమ్మడికాయలోన యువగి ఆంతై నమ్మింతి నుస్థిర విజ్ఞానము త్రోసవెప్పగదవే" అని ప్రార్థించినాడు.

రాజాలయొక్క అనుగ్రహమును సంపాదింపగ రిన కవి పండితులనిన ధూర్జటికి గిట్టనట్టుల కాన వచ్చుచున్నది. రాజాల వాగ్రహించినట్టి వారిని "వేదన్ దిట్టగ రాదుగాని భువిలో విద్వాంసులన్ చేయు నేలా" అని నిందా వాక్యములను పలికినాడు. "ద్వారద్వారములందు గంచుకి జన ప్రాతింబు దండంబులన్, దోరంత స్థలి బగ్గనం బొడుచుచున్ దుశ్శాక్ష లాడన్మతిన్, జారిన్ ప్రార్థనచేసి రాజులకు సేవల్సేయుగా బోదురని వేళ్ళనేసినాడు. సమస్త వేదశాస్త్ర పారంగతుడై "అయవారై చరియింప వచ్చు దన పాదాంభోజ తీర్థంబులన్ దయతో గొమ్మనవచ్చు పేదకుని యార్థ ప్రాణ దేహోదు లన్నియు నా పామ్మన వచ్చు' కాని "నీరులన్నిం దించి నిశ్శాత్మ నిష్క్రియతం గానగరాదు వదిలుకున్" అని నిందించినాడు ఒక్క మూరేడు దళముతో శివుని పూజించక, అందు శివున్ని వీడి పెక్కురు చక్కదైవముల పేమరు గొల్చుచు జాతికి "పన్నుల్ ప్రసాదం బులుం, గుడుముల్ దోసెలు సారె సత్తులుడుకుల్ గుగ్గిర్లుండు చెట్టుచుండెడి యొందుంగొ అంగాక పోదురు' అని జనుల మూఢాచారములను దూషించినాడు.

"నీవై కావ్యము చెప్పుచున్నయతడు నీ పద్యముల్ ప్రాసియమ్మా పొరంబొసరింతు నన్న యతడున్ సద్బాంధవుడుంగాని "పృష్ఠాగత కాంధవంబు" నిజము కాదు అనియు" శ్రీరామార్పిత పాదపద్మయుగళా" యనియు మరొక చోట "శ్రీలక్ష్మీపతి సేవితాంఘ్రియుగళా" యనియు శతకమునం దత్పటపట శివాధీన్యమును చాటినట్లు స్ఫుటమగుచున్నది. శివరకు మానవుడు తన జన్మ సాఫల్యమును పొందవలయునని తనవిధ్యుక్త ధర్మమునువిస్మరించకుండా "దంతంబుల్పడనప్పుడే తనువునందా రూఢి యున్నప్పుడే కాంతాసంఘము రోయనప్పుడె జరా క్రాంతంబు గానప్పుడే వింతల్మేన జరించు నప్పుడె కుయల్ త్వేల్వేల్ గానప్పుడే, చింతిం పన్నవలె నీ పదాంబుజములన్ శ్రీకాళహస్తీశ్వరా"

అని ప్రబోధించి, తన కావ్యమును కూడా శ్రీ కాళహస్తీశ్వరునికి గా రచించి,

"పలకంబుల్ రసనుల్ ప్రసూనములు శ్రాచాబంధముల్ వాద్యముల్కాల శబ్దధ్వనులంచితాంబర మలం కారంబు దీప్తిమ్మలుంగులు నైవేద్యము మాధురీ మహిమాగాంగొల్తున్నినన్ ధర్తిరం జేల దివ్యార్చన గూర్చి సేర్చినకేయన్ శ్రీకాళహస్తీశ్వరా!"అని చివరకు ఇందలి కవితా విశేషము లన్నింటిని కాళహస్తీశ్వరుని చరణ కమలములకు సమర్పించి చరితార్థుడైనాడు.

ధూర్జటికవి

---

## యూనియన్ పబ్లికు సర్వీసు పరీక్షలలో మెట్రికు పద్ధతి

న్యూఢిల్లీ ఆగస్టు 5

యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను నిర్వహించే పరీక్షల కాలూకు ప్రశ్నపత్రాలలో అవసరమైనచోట్ల అడుగు-చౌందు పద్ధతి, మెట్రికుపద్ధతి రెండూ వుపయోగించేందుకు 1965 నుంచి 7 వరకూ, క్రమంగా మెట్రికు పద్ధతికి ప్రాధాన్యం యిచ్చి 1970 తర్వాత జరిపే పరీక్షలలో మెట్రికు పద్ధతి మాత్రమే ఉపయోగించడమనీ యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఒక పత్రికాప్రకటనలో తెలియచేసింది. ఆ ప్రకటనలో యింకా ఇలావుంది. యూనియనుపబ్లికు సర్వీసు కమిషన్ 1958లో ప్రకటించిన నిర్ణయంమేకు, ప్రస్తుతవలెనే గణితశాస్త్రం, మెన్సురేషనుల విషయంలో మెట్రికు కొలతలు, తూనికల పద్ధతిలోనే ప్రశ్నలుంటాయి. ఇందుకు సంబంధించిన సమాచారం, ఒక్కొక్క పరీక్ష నిర్వహించేటప్పుడు అందుకు సంబంధించిన నిబంధనలు, నిలబసులలో చేర్చబడగలవు.

.....

## విద్యను బోధించే యంత్రం

మాస్కో, ఆగస్టు 5

మాస్కోలోని విద్యుచ్ఛక్తి విద్యాసంస్థ ఉపాధ్యాయులూ, విద్యార్థులూ కలసి విద్యాబోధక రేడియో ఎలక్ట్రానిక్ గణాంక యంత్ర మొక దానిని డిజైన్ చేశారు.

ఒక నిర్ణీత కార్యక్రమాన్ననుసరించి యీ యంత్రం గణితశాస్త్ర లేదా పదార్థ విజ్ఞానశాస్త్ర ఉపన్యాసాలిస్తుంది. విద్యార్థులను "పరీక్షించే" యంత్రప్రాధాన్య, విద్యార్థులను ప్రశ్నించి, వారిచ్చిన సమాధానాలు సరియైనవో కాదో నిర్ణయిస్తుంది; సమాధానాలు చెప్పటానికి వారెంత సైము తీసుకున్నారో తెల్పుతుంది. ఇంగ్లీషుభాషను బోధించే యంత్రాన్ని డిజైను చెయ్యడం ప్రారంభమైంది. ఈ యంత్రం వల్ల విద్యాభ్యాసం రెండు మూడు రెట్లు తర్వితగతి మవుతుంది.

(—టాస్)

.....

## అస్సాంలో 3 లక్షల మంది అనధికార నివాసం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

షిల్లాంగ్, ఆగస్టు 5

పాకిస్తాన్ నుండి ఎట్టి అనుమతి పత్రాలూలేకుండా పారిపోయివచ్చిన వారావు 3 లక్షల మంది అస్సాంలో నివసిస్తున్నట్లు నిన్న అస్సాం అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ విమలా ప్రసాద్ చలిహా ప్రకటించారు.

1967 నుండి అస్సాంలోని 8781 మంది పాక్ పౌరులకు క్విటిండియా నోటీసులు జారీచేయబడ్డాయనికూడా ఆయన చెప్పారు.

---

## 1100 టన్నుల ఆస్ట్రేలియా గోధుమ వ్యధ

రోగ క్రిములు సోకినందున వాడకం నుండి రద్దు

కలకత్తా, ఆగస్టు 5

ఇక్కడి కేంద్రాహార పరిశోధనాలయంలో నమూనా ధాన్యాన్ని పరిశీలించగా అది రోగ క్రిములతోకూడి ఉన్నందున 1100 టన్నుల ఆస్ట్రేలియా గోధుమను వాడకం నుండి నిషేధిస్తూ కేంద్రాహార శాఖ ఇటీవల నిర్ణయించింది.

ఈ ధాన్యం కార్టర్ పద్ధతిపై ఒక నెల క్రితమే ఆస్ట్రేలియా నుండి వచ్చింది.

ఇదే ధాన్యంవచ్చిన నౌకలోనే పంటల క్రిములను చంపే మందులగల పీపాలు, వంద టన్నుల ఓటు ధాన్యం కూడా వచ్చాయి,

తుఫాను సందర్భంగా నౌక తీవ్రముగా ఊగిపోగా ఈనౌకలోని మందు పీపాలలోని మందు కొంత యీ ధాన్యంలో కలిసిపోయిందట.

---

## మార్కెటింగ్ డైరెక్టర్ కార్యాలయం కొత్తప్రచురణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన మార్కెటింగ్ అడ్వాయిజీ వ్యవహారాల డైరెక్టర్ కార్యాలయం లక్క, వంటి వెంట్రుకలు, కలబందవారల మార్కెటింగుకు సంబంధించిన నివేదికలను ప్రచురించింది.

లక్క ఉత్పత్తి, మార్కెటింగు, ధరలస్థాయి, నాణ్యం, వాడే తరగతి నిర్ణయం. వాడకాలకు సంబంధించిన వివిధాంశాలు, గ్రామీసీమలలో లక్క పరిశ్రమలకు ప్రోత్సాహం యివ్వవలసిన అవసరం లక్కకు సంబంధించిన నివేదికలో యివ్వబడ్డాయి.

భారతదేశములో సాలుకు 7 లక్షల పౌనులవంటి వెంట్రుకలులభిస్తున్నాయి వాటినిలువ 1 కోటి 50 లక్షల రూపాయలు. వీటి ఎగుమతిద్వారా భారతదేశం పాలుకు ఒకకోటి రూపాయలు విదేశ మారకద్రవ్యాన్ని ఆర్జిస్తున్నది.

కలబందవార గట్టిదనంలో కొబ్బరి, గోగువారల కంటె గొప్పది. అన్ని దేశాలలోనూ వాటికి మంచి గిరాకీ వున్నది. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం నివేదికలో యిచ్చారు.

---

## ఎగుమతిఅయ్యేసరుకుల రవాణా

రైల్వేలలో ప్రాధాన్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ఎగుమతి అయ్యే సరుకులతో పూర్తిగా నిండిన రైల్వే వేగన్లపై "ఎగుమతులకు" అనే మాటగలచీట్లు అంటించి, వాటి రవాణాలో ఆలస్యం కాకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎగుమతి కావలసిన సరుకులను వీలైనంత త్వరలో రేవులకు చేర్చడానికి వీలుగా యిట్టి చర్యలు తీసుకోవలసిందని రైల్వే బోర్డు అన్ని రైల్వేలకూ ఉత్తర్వులు జారీచేసింది.

"ఎగుమతులకు" అనేమాట వుండే చీట్లు వేగన్ తలుపులపై అంటిస్తారు. వేగన్లు తెరవగానే ఆ చీట్లు చిరిగిపోతాయి. అట్టి చీట్లుగల వేగన్లను వేగంగా రేవులకు తీసుకువెళ్ళడానికి రైల్వేలు ప్రాధాన్యమిస్తాయి.

---

## మంచి మనసులు శత దినోత్సవం

విజయవాడ, ఆగస్టు 5

చలన చిత్ర పరిశ్రమకు ప్రత్యేకత్వం తోడ్పాటు ఇవ్వాలని. లేకపోతే పరిశ్రమ దెబ్బతింటుందని ప్రఖ్యాత చలన చిత్రదర్శక నిర్మాత శ్రీ వి. రామకృష్ణ (భరణీస్టుడియో) గత నెల 26వ తేదీ ఉదయం బాబూ మూవీస్ వారి మంచిమనసులు శత దినోత్సవం సభకు అధ్యక్షత వహిస్తు అన్నారు.

మారుతీ సినిమాతరపున శ్రీ జాస్తి వారాయణరావు స్వాగతం చెప్పారు.

దర్శకుడు శ్రీ అదుర్తి సుబ్బారావు ప్రతిభమ శ్రీరామకృష్ణ ప్రశంసించారు.

ప్రసిద్ధ తెలంగాణ కవి, హైదరాబాద్ ఆకాశవాణి ప్రోగ్రాంఎగ్జిక్యూటివ్ అయిన శ్రీ కాశారథి మాట్లాడుతు కథ ఎప్పుడూ హృదయాలను కదిలించేదిగా వుండాలన్నారు. కళ మానవ జీవితానికీ, హృదయానికీ దగ్గరగా వుండాలన్నారు.

శ్రీ ప్రయాగనరసింహశాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు.

విజయవాడ మున్సిపాల్టీ స్పెషల్ ఆఫీసర్ ఐపీఎస్ అహ్మద్ నబీనటులకు, సాంకేతిక నిపుణులకు ట్రాఫీలు పంచారు.

శ్రీయుతులు అదుర్తిసుబ్బారావు, అక్కినేని నాగేశ్వరరావు, రమణారెడ్డి, గుమ్మడి వెంకటేశ్వరరావు. శ్రీమతులు సావిత్రి, సూర్యకాంతం జానకి, కుమారి జానకి కృతజ్ఞత తెలిపారు.

---



అంటార్కిటికాలోని మెక్‌ముర్డో సౌండ్‌వద్ద యు. ఎస్. నౌకాదళంవారు అణుశక్తి కర్మాగార స్థాపనకై ఒకటాంకు నుదింపుతున్నారు. ఈ కర్మాగారం వచ్చే సెప్టెంబర్ వరకు పూర్తి కాగలదని ఆశింపబడుచున్నది.

---

## ఆఫ్రికా విద్యార్థులకు హిందీబోధన

న్యూఢిల్లీ, ఆగస్టు 5

భారత ప్రభుత్వ సాధారణ సాంస్కృతిక విద్యార్థి వేతనాల పథకం క్రిందకు రాకుండా వుండి, హిందీ నేర్చుకోదలచే ఆఫ్రికా విద్యార్థులకు హిందీ నేర్పడానికి ఇదివరకు లాగానే ప్రత్యేక యేర్పాట్లు చేయ దానికి భారతప్రభుత్వం నిశ్చయించింది. అట్టి విద్యార్థులకు హిందీని నేర్పే విశ్వవిద్యాలయాలు, సంస్థలలోని అధ్యాపకులకు ఆరువేలల గరిష్ఠ శాలింపాటు వెలకు 80 రూపాయల చొప్పున లోధవారునుము శాస్త్రీయపరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ చెల్లిస్తుంది. మామూలుగా అట్టి వారికి హిందీతరగతులు నిర్వహించే చోటయా మొత్తంకొంతెత్తగుతుంది.

భారతజాతీయులై ఆఫ్రికాలో స్థిరపడిన విద్యార్థులు హిందీ నభ్యసించగోరినట్లయితే యీ ప్రధకం క్రింద వారివిషయంకూడా పరిశీలింత బడుతుంది. కాని వారి దరఖాస్తులను వలసినన్ని నిధులున్న పక్షంలోనే పరిశీలించడము జరుగుతుంది.

1962-63వ విద్యాసంవత్సరంలో హిందీ అభ్యసించదలిచిన ఆఫ్రికా దేశస్థులయిన విద్యార్థులూ ఆఫ్రికాలో స్థిరపడిన భారత సంతతికి చెందిన విద్యార్థులు తమ దరఖాస్తులను హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టర్ ద్వారా యీ మంత్రిత్వశాఖకు 1963 ఆగస్టు 31నివుణులు సమర్పించవలయును. మరిని ఉపన్యాసకార్యదర్శి పేర ఆగస్టు 31 వ తేదీలోగా చేరునట్లు పంపవలయును. అభ్యర్థి రుసుములు మనియార్డరులు, పోస్టల్ ఆర్డరులు, బ్యాంకు చెక్కులు "లోధిపతి, ఆంధ్ర నాటక కళా పరిషత్తు, గుడివాడ" కు పంపవలయును.

నమూనాములకు ఎఫిలియేషన్ రుసుము రు. 25, నాటకముదరఖాస్తు రుసుము రు. 10

# పాసినకాళ్ల బాధనుంచి త్వరగా బయటపడండి

కాలివేళ్ల మధ్య వగిలినచోట్ల అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింటుమెంటును రాసి బాధను త్వరగా పూర్తిగా పోగొట్టుకోండి. తడిగా మాస్కుతీసులో పుండే నేలమీద పనిచేయడంవల్ల కాళ్లు పాస్తాయి. అది మీకు తరుచుగా వస్తూవుంటే, అటువంటి నేలమీద పనిచేయ ముందు మీ కాళ్లకు అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింటుమెంటును రాసుకొని పనిచేయండి. అమృతాంజన్ లిమిటెడ్ వారి డెర్మల్ ఆయింటుమెంటు డబ్బా ఒకటి ఎప్పుడూ యింట్లో ఉంచుకోండి. అది రాపు రకూ గజ్జి దురదలకుకూడా పనికివస్తుంది.



అమృతాంజన్ లిమిటెడ్ వారి
## డెర్మల్ ఆయింట్‌మెంట్
అమృతాంజన్ లిమిటెడ్ 14/15, అప్పచర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1.

PWT AMID 1739


## టెండర్ నోటీసు

సి. టి. వుడ్ స్లీపర్ల సప్లయి

మెషీన్‌చే కోయబడినట్టి 6"×8"×4"ల కొలతలు కలిగిన 7500, సి. టి. వుడ్ స్లీపర్ల సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కట్టెలు పగుళ్ళు, కమపులు మొదలగునవి లేకుండా సీజన్ చేసినవై యుండవలెను. లోపమున్న స్లీపర్లు అన్నీ నిరాకరింపబడును, మరియు అవి అన్నీ మరల ఖర్చు చేయవలెను.

పై చెప్పిన మొత్తము ఆర్డరు జారీచేసినప్పటినుంచి వారమునకు 1000 స్లీపర్ల చొప్పున సప్లయి చేయవలెను.

టెండర్లు మా యొక్క నిబంధనలు మరియు షరతుల ప్రకారముగా, ధరావతు పైకము రు. 1000/-లు జతపరిచి పేటేంట్ డైరెక్టర్, "టెండర్ స్లీపర్స్" అని మార్కుచేసి 20-8-1962 తేదీ సా॥ 5-00 గం॥ వరకు పంపవలెను. ప్రతి స్లీపర్ ధర మక్కార్ నగర్ ఎఫ్. ఓ. ఆర్. ప్రకారము వుండవలెను.

ఫతేమైదాన్ రోడ్, హైద్రాబాద్ (ఆం.ప్ర) | పర్చేజ్ ఆఫీసర్, ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

1962-63 సం॥ అబ్కారి దుకాణముల వార్షిక వేలం (సాలానా హరాజీలు)
## ప్రకటన

ఉత్తర, దక్షిణ, ఉభయ హైదరాబాద్ జిల్లాల అబ్కారీ మొహితిమీం ఆఫీస్
నారాయణగూడ (హైదరాబాద్) ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్

1962-63 (1372 ఫసలీ) సంవత్సరముల కల్లు, దేశీయ సారాయి నారాయణగూడలో తయారు కాబడు విదేశీ సారాయి మరియు డిసెంబరు నెలరోజుల దుకాణములపాటలు (సాలానాహరాజీలు) ఆగస్టు "20"వ తేదీనుండి ఆగస్టు "23"వ తేది 1962 వరకు నారాయణగూడలోని హైదరాబాదు దక్షిణజిల్లా మొహితిమీం ఆఫీసు ఆవరణములో జరుగును.

దుకాణముల కొరకు నిర్ణయింపబడిన షెట్లు, సారా రేషన్ మొదలగు వివరములను పాటదారులు ఈ దిగువ ఆఫీసులనుండి తెలుసుకొనవచ్చును.

సి. గణేశ్ సింగ్
బి. యస్. సి. మొహితిమీం అబ్కారి
హైదరాబాదు ఉత్తరజిల్లా, దక్షిణజిల్లా నారాయణగూడ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వాణిజ్య పరిశ్రమల శాఖ
## చిట్ టెండర్ నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనికై పబ్లిక్ వర్క్స్ శాఖ రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండిగాని ప్రసిద్ధినొందిన ఫరములనుండి గాని సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| క్రమ సంఖ్య | పని పేరు | కంట్రాక్టు మొత్తము (సుమారు) | కంట్రాక్టు ఫారము | అర్నెస్టు మని | టెండర్ ఫారము ఖరీదు | వివరములు |
|---|---|---|---|---|---|---|
| 1. | 2 "బి" 4 "డి" మరియు 4 "యఫ్" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము ఇండస్ట్రియల్ ఇస్టేటు వరంగల్లులో. | 1,72,000/- | కె-టి | 4,300/- | 18.00+0.28-18.28 | — |

నోటు:- 1. టెండర్లు 25-8-62 తేదీన సాయంత్రం 3-30 వరకు తీసికొనబడును మరియు అదే తేది సాయంత్రం 4 గంటలకు కోరియున్న కంట్రాక్టర్లకెదుట తెరువబడును.
2. టెండరు ఫారము 8-8-62 తేది నుండి 20-8-62 తేది వరకు ఆఫీసు సమయములలో పైన సూచించబడిన ఖరీదునకు అమ్మబడును.
3. ఆదాయపుపన్ను క్లియరెన్సు సర్టిఫికెటు దాఖలుచేయు కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు పొందుటకు అర్హులు.
4. అర్నెస్టుమని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (Ioc) హైదరాబాద్ పేర స్టేటు బ్యాంకులో చాలాన్ ద్వారా దాఖలు చేయవలెను.
5. ఈ దిగువ సంతకము చేసిన వారికి ఏ టెండర్‌కాని లేక మొత్తం టెండర్లు కాని తోసివేయుచు అధికారము ఉండును. దీనికి కారణము చూపవలసిలేదు.

(సం.) సయ్యద్ హసన్ అలీ
సూపరింటెండింగ్ ఇంజనీర్ స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్
వాణిజ్య పరిశ్రమల శాఖ, హైదరాబాద్-దక్కన్.




మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంట్
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, ఆగస్టు 4
(క్వింటల్ ధరలు)

| (క్వింటల్ అంటే 100కిలోల గ్రాములు) | |
|---|---|
| పాలకుర్లు బియ్యం | 57-00 60-26 |
| గుజ్జలు | 61-50 62-50 |
| నెం. 19 నెంబర్లు | 58-00 61-00 |
| దొడ్డుబియ్యం | 52-50 54-50 |
| గర్కులు | 58-00 56-00 |
| వానకాలాలు | 59-00 68-00 |
| బంగారుతీగెలు | 66-00 68-50 |
| గొట్టెబియ్యం | 48-00 51-00 |
| 24 నెంబర్లు | 66-00 69-00 |
| ఎస్. కె. కె. బియ్యం | 65-00 67-00 |
| కొత్తపాంబర్లు | 64-00 80-00 |
| పాతపాంబర్లు | |
| కుసుమ బియ్యం | 60-00 61-50 |
| పచ్చజొన్నలు | 40-00 42-00 |
| తెల్లజొన్నలు | 41-00 45-00 |
| తెల్లజొన్నలు | 48-00 52-00 |
| పసుపు | 170-00 178-00 |
| కందులు పెద్దవి | 60-00 68-00 |
| కందులు చిన్నవి | 54-00 58-00 |
| మినుములు | 84-00 90-60 |
| | 52-00 54-00 |
| పెసలు | 44-00 48-50 |
| ఉలవలు | 81-00 82-00 |
| తెల్లం | 84-00 80-00 |
| మిరపకాయలు | 150-00 262-00 |
| చింతపండు | 71-00 100-00 |
| వుల్లిగడ్డ | 15-00 19-00 |
| యెల్లిగడ్డ | 100-00 110-00 |
| తెల్లనువ్వులు | 104-00 136-00 |
| ఆముదాలు | 82-00 85-40 |
| ధనియాలు | 56-00 65-00 |
| కుసుమలు | 58-00 61-00 |
| ఇలాతిపల్కు పెద్దది | 100-00 104-00 |
| ఇలాతిపల్కు సం॥ 1 & | 76-00 82-50 |
| జన్సి గోధుమలు | 64-00 78-00 |
| శర్బతి గోధుమలు | 50-00 62-00 |
| పత్తిగింజలు | 84-00 88-00 |
| కందిపప్పు పెద్దది | 80-00 82-00 |
| కందిపప్పుచిన్నది | 75-00 77-00 |
| పెసరపప్పు | 57-00 68-00 |
| మినుపపప్పు | 120-00 122-00 |
| పెసరపప్పు | 66-00 69-00 |
| పల్కుమాపె 100కిలోలు | 18-87 18-50 |
| కల్నిపిండి | 25-25 25-50 |

## వెండి, బంగారు ధరలు

ముద్రాల రామవులుగారిచంద్రయ్య
ఫోన్ నెం. 4890
హైద్రాబాద్, ఆగస్టు 2

| | |
|---|---|
| బంగారం | 125-75 |
| ఆర్నోక్ ఫీస్ | 128-00 |
| నవరసు | 97-00 |
| వెండి (100) | 211-00 |
| చిల్లర | 2-19 |

## గవర్నమెంట్ ట్రైనింగ్ కాలేజి విద్యార్థి సంఘం
నూతన కార్యవర్గం

హైద్రాబాదు, ఆగస్టు 5

బషీర్‌బాగ్‌లోని గవర్నమెంటు ట్రైనింగ్ కాలేజి (బి.యిడి) విద్యార్థి సంఘ నూతన కార్యవర్గానికి యీ క్రిందివారు యెన్నికైనారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీమతి టి. యం. యస్ జాని, శ్రీ వి. వెంకట్రామయ్య, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఆర్. సదహారిరెడ్డి, యం. రాజగోపాలాచారి శోభాధికారి శ్రీ డి. యం. ఇమాంయల్, సాంస్కృతిక, క్రీడా, గ్రంథాలయ శాఖల కార్యదర్శులు శ్రీమతులు ఆనందాచార్య, వి. [illegible] రెడ్డి మురళీధరసింధే. ఎక్స్‌కర్షన్ కార్యదర్శి శ్రీ వి. గోవిందలాల్, [illegible] సెక్రటరీ కుమారి శాంతాదేవి,

సలహాదారులు:- ఎక్స్‌కర్షన్ల ప్రధాన సలహాదారు శ్రీ ఎ. జె. సోమసుందర్, సాంఘిక, క్రీడా, గ్రంథాలయ సాంస్కృతిక శాఖల సలహాదార్లు శ్రీమతి నజ్మాసుల్తానా, శ్రీ మహ్మద్ అజాజ్ అలీఖాన్, శ్రీ వెంకట రమణ, శ్రీ ఎస్. ఎస్. శర్మ, గాంధీయన్ వింగ్ సలహాదారు శ్రీ వి. సత్యనారాయణ మూర్తి.

# చిత్రసీమ

## "ఏక్ ముసాఫిర్ ఏక్ హసీనా"

బాక్సాఫీస్ హిట్స్ తయారు చేయగల దిర్మాత యస్. ముఖర్జీ కొత్తగా మరొక ప్రేమగాథ నిర్మిస్తున్నారు. ముఖర్జీ సమర్పించు "ఏక్ ముసాఫిర్ ఏక్ హసీనా" అను చిత్రము జుంటనగరాలలో ప్రకాష్ పిక్చర్స్ ద్వారా విడుదల కానున్నది. "లవ్ ఇన్ సిమ్లా" అను చిత్రములో ప్రధాన పాత్రలు ధరించిన సాధన, జాయ్‌ముఖర్జీలు కాందుకూడా ప్రముఖపాత్రలను ధరించినారు. కమల్, రాజేంద్రనాథ్, సులోచనా చటర్జీ, జలకిపుర్, కొత్తతారా నీరా [illegible] చిత్రంలో నటిస్తున్నారు.

నవ జీవితములోని క్లిష్టమైన సంఘటనల రహస్యాన్ని బయల్పరచగల ఆరు నెలల తన జీవితాన్ని మరణించిన ఒక యువకుని కథ ఇందులో చిత్రించబడింది.

ఈ చిత్రమునకు దర్శకుడు రాజ్ ఖోస్లా; సంగీతదర్శకుడు ఓ. పి. నయ్యర్; ఛాయాగ్రహణము పాలి మిశ్రా. ఈ చిత్రంలో కాశ్మీరు సుందర దృశ్యాలు తీయబడ్డాయికూడా.

## మదనకామరాజు కథ

నిర్మాత-దర్శకులు శ్రీ విజయా వాహిని వారి చిత్రం ఇది. జూన్ 16న మొదలుపెట్టిన యీ చిత్రం సెప్టెంబర్‌లో విడుదల చేయాలని నిర్ణయించారు.

గోల్డెన్ స్టూడియోస్‌లో తీస్తున్న యీ చిత్రంలో మదనకామరాజును గురువుగారి కనకవల్లి కామించడం, అతడు నిరాకరించడం, ఆమె పగబూనడం-ఉన్న సన్నివేశం చిత్రీకరించారు.

కాంతారావు, హరనాథ్, రాజనాల, సత్యనారాయణ, బాలకృష్ణ, అంజ సత్యం, శ్రీకాంత్, ధూళిపాళ, ఎ. ఎల్. నారాయణ, అనూరాధ, రాజశ్రీ, జయంతి, మీనాకుమారి, స్వర్ణలత, సుజాత వగైరా ఇందులో నటిస్తున్నారు.

ఈ చిత్రానికి మాటలు - పాటలు శ్రీ జి. కృష్ణమూర్తి, కెమెరా జి. చంద్రు, సంగీతదర్శకులు రాజన్-నాగేంద్రన్, ఆర్టు వి. సి. శాబు,

ఈ చిత్రాన్ని పూర్ణాచారు విడుదల చేస్తారు.

## లండన్‌లో భారతీయ ఫిలిం ప్రదర్శనోత్సవం

లండన్‌లో ఇండియన్ ఫిలింసొసైటి ఏర్పాటు చేసిన భారతీయ చలనచిత్ర ప్రదర్శనోత్సవం ఆగస్టు 8వ తేదీన ప్రారంభ మవుతుంది. ప్రారంభోత్సవం చేయడానికి రావలసినదిగా భారతీయ ఫిలిం నిర్మాత శ్రీ బిమల్ రాయ్‌ని ఆహ్వానించినారు. శ్రీ రాయ్ తయారుచేసిన "కాబూలీవాలా" చిత్రంతో ప్రారంభ మవుతుంది ఉత్సవం.

ప్రారంభోత్సవానికి లండన్‌లోని భారత హైకమీషనర్, ఇతరదేశాధికారులు, ప్రముఖులు పస్తారని భారతీయ ఫిలిం సొసైటి కార్యదర్శి చెప్పారు.

శ్రీ సత్యజిత్ రాయ్ చిత్రములు- "పథేర్ పాంచాలి", "మ్యూజిక్ యామ్" బ్రిటన్‌లో బాగా పోయినవి కనుక ఈ ఉత్సవాలు చాలా ఆసక్తి కలిగించుతవనుకొంటున్నారు.

శ్రీ బిమల్ రాయ్ చిత్రం "ఉస్నే కహా థా" అమియచక్రవర్తి చిత్రం "కట్ పుత్లీ", బి. ఆర్. చోప్రా చిత్రాలు "ధర్మపుత్ర", "ఆజాద్" వంటి చిత్రములనుకూడా ప్రదర్శనలో చూపిస్తారు.

## బ్రిటిష్ ఫిలిం "ఆఫ్రికన్ ఎవేకెనింగ్"

కళింగ ఫిలిం పోటీలకు "ఆఫ్రికన్ ఎవేకెనింగ్" అనే బ్రిటిష్ ఫిలింను స్వీకరించారని ప్రకటితమైనది.

ఒరిస్సా ముఖ్యమంత్రి విశాఖంతో ఏర్పడిన పా. 2,000 ల బహుమతికి ఈ ఫిలిం పోటీ చేస్తుంది. సైన్సు, విద్య, సంస్కృతులలో అంతర్జాతీయ సహకారం ప్రాముఖ్యమును వివరించుచూ 1961-62 లో తీసిన డాక్యుమెంటరీ చిత్రాలలో ఉత్తమమైన దానికి ఇస్తారు ఈ బహుమతిని.

పశ్చిమ ఆఫ్రికాలో ఘనా, సైబీరియా, సియర్రాలియోన్‌ల స్వాతంత్ర్యానికి దోహదపడిన విద్యాసౌకర్యాల విస్తరణ, కృషిని వివరించుతుంది "ఆఫ్రికన్ ఎవేకెనింగ్" చిత్రము-35 నిముషాల రంగుల డాక్యుమెంటరీ.

బ్రిటిష్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్, బ్రిటిష్ కేంద్ర సమాచార శాఖ కార్యాలయము నిర్ణయించిన జడ్జీలు ఈ చిత్రమును ఎన్నికచేశారు.

ఫిలింకు కళింగ బహుమతి ఇవ్వడం ఇదే మొదటిసారి అవుతుంది. సాహిత్యానికి, సైన్సులో విశేష కృషికి బహుమతులను ఇప్పటికే ఇస్తున్నారు

## ప్రత్తిపంటకు ప్యాకేజి పథకం
కృష్ణా గుంటూరు జిల్లాలలో అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ప్రత్తిపంట, మూడెగింజల పంటరాబుడిని ఎక్కువ చేయడానికి మొక్కల రక్షణ చర్యలను సత్వరంగానూ, వీలయినంత ఎక్కువగానూ విస్తరింపచేయాలని దేశములోని ప్రముఖ వ్యవసాయ ప్రవీణులు సిఫార్సుచేశారు. పై రెండు వాణిజ్య పంటలను అభివృద్ధి చేయడానికి ఆదొక ముఖ్యమైన మార్గమని కూడా వారు అన్నారు.

క్రిందనుంచి మందులు చల్లడం, విమానాలద్వారా మందులు చల్లడం మొదలయినచర్యలు తీవ్రతరం చేయాలని శాస్త్రీ ప్రభుత్వాలను కోరారు. ప్యాకేజి కార్యక్రమంద్వారా సాంకేతిక విజ్ఞానాన్ని సమకూర్చడం, క్రిమిసంహారకౌషధాల సరఫరా, పరపతి, మార్కెటింగ్ సౌకర్యాల కల్పన, సహకార సంఘాలు, పదితర సంస్థలను పటిష్టం చేయడం, అవసరమయిన యితర ప్రోత్సాహక చర్యలూ అమలుజరపాలని సిఫార్సు చేశారు.

ప్రత్తిపంట విషయంలో ప్యాకేజి కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లోని కృష్ణా-గుంటూరు ప్రాంతంలోనూ, పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజకోట్, మరట్వాడాలలోని కొన్ని ప్రాంతాలలోనూ అమలుజరపాలని సిఫార్సు చేశారు. నేరుపెనగపంట విషయంలో పంటభూమి విస్తీర్ణం, సౌకర్యాల దృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్‌తో సహా 8 రాష్ట్రాలలో ప్రస్తుతంగల ప్యాకేజి కార్యక్రమం 8 యూనిట్లను 24 యూనిట్లకు పెంపొందించాలని కూడా సిఫార్సు చేశారు.

నేరుపెనగ పంట ప్రాంతం యావత్తుకూ ఈ కార్యక్రమాన్ని వాలుగేండ్లలో గాక మూడేళ్ళలో విస్తరింపచేయాలనీ, ప్రత్తిపంట, నేరుకు పంటలకు వేర్వేరు ప్రాంతాలుండాలనీ, ప్రత్తిపంట ప్రాంతంకు పంచదార ఫ్యాక్టరీ కేటాయించరాదని సిఫార్సుచేశారు. రసాయనిక ఎరువులకు ధనసహాయం చేయకుండా వస్తురూపంలో సహాయం చెయ్యాలనీ సూచించారు.

మేలురకం విత్తనాలను సప్లయి చేయాలనికూడా సిఫార్సు చేశారు. ప్రత్తి, నేరుపెనగ మిశ్రమ పంటల పద్ధతి సౌరాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్‌లలో యెక్కువగా వున్నదనీ, దాన్ని బాగా ప్రచారంలోకి తీసుకు రావాలనీ సిఫార్సుచేశారు.

ప్రత్తి, మూడెగింజలపంటఅభివృద్ధికి చర్యలను సూచించే నిమిత్తం ప్రణాళికా రచనా సంఘం, కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్తముగా వ్యవసాయ ప్రవీణులను ఆహ్వానించారు. ప్రణాళికా రచనా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ అధ్యక్షతవహించారు.

## నేడే లోకసభలో లడక్ పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 5

రేపు ప్రారంభమవుతున్న లోకసభ వర్షాకాల సమావేశంలో రేపుప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయినవెంటనే ప్రధాని శ్రీ నెహ్రూ లడక్ పరిస్థితిపై ఒక వివరణాత్మకమైన ప్రకటన చేయనున్నారు. దీనితో శ్వేతపత్రం కూడా రేపు విడుదలచేయబడుతుంది.

రేపటి లోకసభ సమావేశంలోనే ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ తన ఐరోపా పర్యటన గురించి, రైల్వేల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ దుమాన్ రైలు ప్రమాదం గురించి కూడా ప్రకటనలు చేస్తారు.

## తుఫానుకు 15గురి బలి

టోకియో, ఆగస్టు 5

నిన్న హుక్కయిడో ద్వీపానికి తగిలిన తుఫాను కారణాన 15 మంది చనిపోయారు. మరో 14గురు కనిపించడం లేదు. 9 మంది గాయపడ్డారు.

తీవ్రమైన గాలికి వర్షానికి 137 వంతెనలు కొట్టుకుపోయాయి, అనేక ఇళ్ళు జలమయ మయ్యాయి.



## హైదరాబాదు-ఎ
ఆగస్టు 7 మంగళవారం
405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7-30 విజయవాడ వలె, 8-00 ఆం-వా, 8-10 హిం-వా, 8-30 పి.ఎస్. ఫోటికర్: వయొలిన్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు బూయీపాస్టర్ రూపకం సంస్కృత పాఠము, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12 30 కార్మికుల కార్యక్రమము, 1-00 సరళా వర్మ: గిత్, భజన్, 1-15 కమలాదేవి ధనశ్రీ ఖయాల్, 1-30 వార్యగోష్ఠి, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని, 6-31 నగరవాణి, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 స్పోర్ట్సు డయరీ, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 ఉర్దూ పత్రికా సంగమ, 8-10 విరామ సంగీతం, 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-30 కె.ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 విశ్వవిద్యాలయాల స్కీముపై గోష్ఠి, 10-00 పి.ఎస్. ఫోటికర్: వయొలిన్, 10-15 కమలా దేవి ధనశ్రీ: ఖయాల్, 10-45 పి.ఎస్. ఫోటికర్: వయొలిన్, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## హైదరాబాదు-బి
60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 వి. సరస్వతి: వీణ, 12.30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కె.ఆర్ సుబ్రహ్మణ్య అయ్యర్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00 లయచిత్రం: 8-15 హైదరాబాద్ ఎ వలె, 9-15 శాస్త్రీయ సంగీతము, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 హరికథ (విజయవాడ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## విజయవాడ
367.1 మీ (840 కిలోసై)

6.30 సుప్రభోదయం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతము, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12-10 వయొలిన్ యుగళం, 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-00 పేరంటం స్త్రీల కార్యక్రమము, 1-30 లలితసంగీతం: వి. సరళ, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని- సాహిత్య కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే), 8-00 ఇంద్రధనస్సు-మహారాణివాటిక 8-30 ఉభయ కుశలోపరి- శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8.45 ఫిల్మ్ సంగీతము, 9-00 ఆం-వా, 9-15 రాధికా మోహన్ మైత్ర, నరోడ్, 9-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాదు నుండి రిలే), 10-00 హనుమత్సందేశము హరికథా కాలక్షేపము, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## చెట్టుకూలి పగురి మృతి
మంగుళూరు, ఆగస్టు 5

తీవ్రమైన తుఫాను గాలికి ఒక పెద్ద చెట్టు కూలిన ప్రమాదంలో 5 గురు చనిపోయారు.

గత బుధవారం వాడు యిక్కడికి 61 మైళ్ళ దూరానగల షిరాడీ అను చోట జరిగిన యీ దుస్సంఘటన వార్త నిన్ననే తెలిసింది.



ఆహార ధాన్యాల గిడ్డంగులలో ధాన్యం పురుగుపట్టకుండా క్రిమిసంహారక చల్లుతున్న దృశ్యం.

## పంచాయతీరాజ్య, సహకార రంగాలు
వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ఈ యేడాది నవంబరులో జరిగే జాతీయ వాగ్వివాద పోటీలో నెగ్గిన విశ్వవిద్యాలయ జట్టుకు బహూకరించేందుకు కేంద్ర సమాజాభివృద్ధి, సహకార, పంచాయతీరాజ్య మంత్రిత్వశాఖ రెండు రోలింగు షీల్డులను యేర్పాటు చేసింది. సహకార రంగముపై జరిగే పోటీలో ఒక షీల్డు, పంచాయతీరాజ్య పథకముపై జరిగే పోటీలో ఒక షీల్డూ బహూకరిస్తారు.

ఈ షీల్డుకుతోడు ఈ పోటీలో ప్రజ్ఞప్రదర్శించినవారికి ఒక్కొక్క పోటీలో మూడింటికి మించకుండా విడి బహుమతులు కూడా వుంటాయి. వాటి విలువ 250 రూపాయలూ, 200 రూపాయలూ, 150 రూపాయలూను.

1962 సెప్టెంబరులోగా విశ్వవిద్యాలయ స్థాయిలోకూడాయీ రెండువిషయాలపై వాగ్వివాద పోటీలు జరుగుతాయి. నెగ్గిన సభ్యులకు రెండు రోలింగు షీల్డులు బహూకరిస్తారు, ప్రతిభకనపరచినవారికి వీటికి తోడు 75 రు॥ల, 50రు.॥ల, 30రు.॥ల విలువైన మూడు బహుమతులుంటాయి.

రోలింగు షీల్డులకూ, విడిబహుమతులకు అయ్యే ఖర్చునూ, విశ్వవిద్యాలయ స్థాయి పోటీలోనూ, జాతీయ పోటీలోనూ, పాల్గొనే జట్టు సభ్యుల ప్రయాణపు ఖర్చులనూ కేంద్ర సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్య, సహకార మంత్రిత్వశాఖే భరిస్తుంది. విడి బహుమతులు పొందిన వారికి బహుమతి మొత్తంలో సగంభాగము వారు కోరిన పుస్తకాల రూపంలోనూ, మిగిలిన సగభాగాన్ని నగదురూపంలోనూ యిస్తారు.

ఈ రెండు విషయాలపై వ్యాసరచనా పోటీలను నిర్వహించవలసిందని కూడా విశ్వవిద్యాలయాలను కోరడమయింది. ఒక్కొక్క దానికి మూడింటికి మించకుండా బహుమతులుంటాయి. వాటివిలువ 100రు.లూ 75 రు. లూ, 50 రు. లునూ వుంటాయి.

## బయప్రకాశ్‌కు రసెల్ ఆహ్వానం
అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనల్లో పాల్గొనవలసిందిగా

కలకత్తా, ఆగస్టు 5

బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రసెల్ తాను సెప్టెంబర్ 9న నిర్వహించదలిచిన అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనల్లో పాల్గొనవల్సిందిగా జయప్రకాశ్ నారాయణనుకూడా కోరారు.

ఆచార్య వినోబాభావేను కూడా రసెల్ ఆహ్వానించి ఉన్నారు, కాని పదయాత్రి శపథానికి ఇబ్బంది కలుగగలదన్న దృష్టితో ఆచార్య భావే లండన్ వెళ్ళడం లేదు కాని శ్రీ జయప్రకాశ్ వెళ్ళి ప్రదర్శనల్లో పాల్గొనవచ్చునని కూడా తెలుస్తున్నది.


నేటి రాత్రి నేటి రాత్రి
గౌతమీ ప్రొడక్షన్స్
మహామంత్రి తిమ్మరుసు
కా॥ యస్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, ముక్కామల, ప్రభాకరరెడ్డి, దేవిక, యస్. వరలక్ష్మి, రాజశ్రీ.
కమల్ ప్యారడైజ్ లక్ష్మి
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్
రోజూ 3 ఆటలు: 3-30, 6-00, 9-30.
—వాణి విడుదల.

# మావద్ద దొరకు గ్రంథములు
విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు
శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత
"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము
ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 187 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 811 పేజీలు (పోస్టేజీవేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహోద్యమంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్ రోడ్, హైదరాబాద్.

# ఋషిసత్తముడు శ్రీ మలయాళ స్వామి

శ్రీ ఇమ్మారెడ్డి, గోపాలరెడ్డి

వీరు మలయాదేశములో జన్మించి ఆంధ్రదేశములో శ్రీ వ్యాసాశ్రమమును సంస్కృతోన్నత పాఠశాలయు, ఆవాధ శరణాలయము, బాలికలకు వసతిగృహమును నిర్మించి ఆంధ్రదేశమునకు అపారసేవ చేసిరి. ఎందరో పేదవిద్యార్థులకు అన్న, విద్యాదానములుచేసి, వేలాది సంస్కృత, తెలుగు పండితులను తయారుచేసిరి. ఆంధ్రదేశములో రాయలసీమ చాలా వెనుకబడిన ప్రాంతము. ఆ ప్రాంతమున చిత్తూరు జిల్లాలో ఏర్పేడు గ్రామ సమీపమున ఈ సంస్థను స్థాపించి, వెనుకబడిన ప్రదేశమునకు అమూల్య సేవ గావించినారు.

మలయాళ దేశములో జన్మించినవారియొక్క సేవా భాగ్యము ఆంధ్రులకులభించుటచేతనే మంతయేని అదృష్టవంతులమనతప్పదు. శ్రీ వారు కేవలము ముక్కుమూసుకొని ఎల్లప్పుడు కూర్చొనెడి స్వామిగానాక, ఆదర్శ సేవకుడుగా మనకండ్లెదుట కన్పట్టుటకు వారు ఆంధ్రదేశములో స్థాపించిన మహాసంస్థలే మనకు సాక్ష్యము. శ్రీ స్వామివారు మలయాళ దేశీయులైనప్పటికీ ఆంధ్ర భాషమీద భక్తిగా నేర్చుకొని వందలాది వేదాంత గ్రంథరాజములను రచించినారు. వారియొక్క సంస్కృత భాషా పటిమ వర్ణనాతీతము. భగవద్గీతభాష్యత్రయముతో మూలంకషముగా పరిశోధించి భగవద్గీతకు మంత్రయోగ సారాంశముతో వ్యాఖ్యానము గావించినారు. ఉపనిషత్తులన్నియు కరతలామలకము. భగవద్గీతలోని ఏ శ్లోకమైనను సరే సంఖ్యతో సహా చెప్పగలరు. తెలుగు భాషలో శ్రీ వారియొక్క ఉపన్యాస ధార గంగా ఝరిలాగ పారిపోవును. వేదాంత మహాసభలయందు ఏకధాటిగా గంటలు తరబడి ఉపన్యసించినను అలసట రవంతయేని ఎరుంగని వారు. 1928 మొదలుకొని సనాతన వేదాంత మహాసభలు నేటి వరకు అవిరళముగా జరుపుచూ వచ్చినారు. సంవత్సరమున కొక సనాతన మహాసభ ఒక్కొక ప్రాంతమున జరుపుచుండెడివారు. వారియొక్క ఉపన్యాస ధోరణిగాంచినచో స్వానుభవిజ్ఞానానంద తలంపునకు రాకమానదు. వారిలో శ్రీ రామకృష్ణపరమహంస యొక్క అంశము నిండియున్నదనుట ఎంత మాత్రము అతిశయోక్తి కాదు. హిందూ సంస్కృతిని గురించి వారిచ్చిన అమూల్య ఉపన్యాసములు సభా సదులు జేజేళ్ళు పొగడిరి. వారు అనుభవ పూర్వకమైన ఉపదేశములను ఆంధ్రదేశమునందంతట విదజల్లినారు. వారి ఉపన్యాసము, వారియొక్క సంభాషణా పటిమను గాంచి అనందింపని ఆంధ్రుడు లేడు. వారియొక్క మితభాషిత్వము అందరికి భయజనకముగా నుండెడిది. నన్నిహితులతో కూడా నిరర్థకముగ మాట్లాడెడి అలవాటు వారి శీలమునకు లేదు. ప్రతి పోసుకారము వారు మానవత్వముతో స్నిగ్ధముగా సోహరముగ వారి సంజ్ఞా పూర్వక సంభాషణ మరింత ఆనందహేతువుగా నుండెడిది.

వీరు స్థాపించిన సంస్థలను గురించి, వీరియొక్క సేవలను గురించి సంగ్రహముగా వివరించెదను. వీరు తన 85వ ఏట జూలై నెల 12 తేదీరాత్రి సమయమున దేహము చాలించి ముక్తిపథమును పొందిరి.

శ్రీ వారియొక్క బాల్యదశ

వీరు మలయాళ దేశములో జన్మించి 16 సంవత్సరముల వయస్సు వచ్చు వరకు సంస్కృత భాషయందలి కావ్యనాటకాదులను, తర్కవ్యాకరణ, వేదాంతాది శాస్త్రములను ప్రాచీన గురుకుల సాంప్రదాయాను సారముగ విద్యనభ్యసించి, సంస్కృత భాషయందనమాన పాండిత్యమును గడించిరి. వీరు బాల్యమునుండియే ఏకాంతప్రదేశమును ఎక్కువ అభిలషించెడివారు. భగవంతునియొక్క స్వరూపమును తెలుసుకొనవలయు నన్నదే జిజ్ఞాస ఎక్కువగా నుండెడిది. భగవంతుని తెలుసుకొనెడి మార్గములు ఆయా సత్పురుషుల సందర్శనముచే తెలుసుకొనుట చూచి ప్రజల వాంఛచే శ్రీ స్వామివారు తన పదునెనిమిదవ ఏట కాలినడకతో తీర్థయాత్రకు బయలుదేరి భారతదేశములోని సుప్రసిద్ధ పవిత్ర తీర్థములను సేవించి గంగానది తీరమునందలి ఋషిపుంగవుల యొక్క సందర్శనము గావించి, వారు ఇచ్చిన సదుపదేశములను తుచ్ఛతోపాసనా మార్గములను తెలుసుకొనిరి. అత్యుదిమొదలుకొని గొప్ప తపస్సు చేసి స్వయం ప్రకాశ జ్యోతియగు ఆత్మసాక్షాత్కారము కొరకు హృదయమున తీవ్రవాంఛ జనించెను.

తపస్సాధన

ఒకానొక రోజున శ్రీ స్వామివారు తిరుపతి క్షేత్రము వెళ్ళి అద్భుత గోగర్భ క్షేత్రమును తిలకించి అక్కడి పొండవులు తపమాచరించిన స్థలరాజమగుయు అనుహతపురణయోగ్యమని సంభావించి శ్రీ స్వామివారు అద్భుత తపస్సు చేయ నారంభించిరి. కొంతకాలము ఫలాదులతోను, కొంతకాలము ఏకభుక్తముతో శరీరమును కుష్కించివేసి, ఇంద్రియాదులను విషయములనుండి మరలించ జేసిరి. వీరు నిత్యము ప్రణవోపాసన చేయుచు వారు చంద్రేండు సంవత్సరములు గోగర్భములోనే, తపమాచరించిరి. చివరకు సిద్ధినిపొందిరి. ఈ చంద్రేండు సంవత్సరములలో తిరుపతికొండమీద గల తుంబురు 2 సనక సనందన 3 కుమారధార, రామకృష్ణ వైకుంఠ మొదలగు తీర్థములయందు మూడు, మూడు మాసములుండి తపస్సు గావించిరి. పై తీర్థములు, మనుష్యసంచారము లేక భయంకరమైన క్రూరమృగములకు ఆలవాలమైనవి. అట్టి తీర్థములయందు శీతబాధ ఎక్కువ ఉండును. అద్భుత నీరు త్రాగిన మలేరియా జ్వరములు వచ్చునని ఎండాకాలమున ఎండలు తీక్షణముగ నుండును. వీనికి శ్రీ స్వామివారు యేమియు చలించక తపమాచరించిరి.

అవిచారహేతౌసతి విక్రియంతే ఏషాం నచేతాంసి

తపోవధీరాః, అనుశ్రీకాళిదాసోక్తి శ్రీ స్వాములవారి విషయములో మనకు తార్కాణము ... గోగర్భ క్షేత్రము నందున్నప్పుడే శ్రీ స్వాములవారు తనయొక్క అనుభూతితో కొన్ని గ్రంథరాజములను రచించిరి. వానిలో 1 కుష్కవేదాంత తపోభాస్కరము, 3 శ్రీశంకరేగాది పూజా పంచరత్నములు, 3 ధ్యానామృతము యథార్థ భారతియనెడి ఆధ్యాత్మికమాసపత్రిక, ఈపత్రిక నేటికినిచలువడుచున్నది. కేవలం ఆవరణ శూన్యమై కుష్కవేదాంతమును బోధించెడి పెట్టెవేదాంతులకు ఈ గ్రంథరాజము అజ్ఞానాంధకారమును తొలగించును శ్రీస్వాములవారియొక్క తపశ్శక్తిచే ఆకర్షించబడి జనులు వారి దర్శనముకొరకు తండోప తండములుగా వచ్చుచుండిరి. ఫలశ్రుతులను సమర్పించుకొని తమ జన్మపునీత మొందర్చుకొనుచుండిరి. కొన్ని కారణములు కూడా అర్పించుచుండిరి. ఇదిగాంతి దేవస్థానము మహాంతుగారు. స్వాములవారిని తిరుపతికొండనుండి దిగిపొమ్మని ఉత్తరవు లిచ్చెను. సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరుడే ఆంధ్ర ప్రజాసేవకొరకు పంపినవాడా? ఏమి అనునట్లు వారు కొండదిగి వచ్చిరి. 1928 జూన్ మాసము తేదీన శ్రీకాళహస్తికి సమీపమున ఏర్పేడు అను గ్రామ సమీపమున ఒక తీర్థరాజము కలదు. అది పురాణ ప్రసిద్ధమైనది. దానిని కాశీ బుగ్గఅని చెప్పుదురు. పూర్వమీ ప్రదేశము మండ్లపాదలతో పుక్కసనుమదాయమునే నిండి మనుష్యులకు ప్రవేశయోగ్యముగాకుండెను. కొన్ని క్రూరమృగములు వచ్చి రాత్రి సమయమున ఆ తీర్థములో నీరు త్రాగి పోవుచుండెడివి. అప్పట ఒక ధ్యాన కుటీరమును నిర్మించుకొని శ్రీ స్వామివారు నివసింప జారంభించిరి. లక్షలాది జన సముదాయము వచ్చి దివ్యానుభూతితో జారసంగెడి సదుపదేశములు విని తమ జీవితములను ధన్యమైనవిగ తలంచెడివారు.

శ్రీ స్వామివారి తురీయాశ్రమ స్వీకారము

1933 సం. ఫిబ్రవరి మాసము తేదీన శ్రీ మలయాళస్వాములవారు సన్యాసాశ్రమమును స్వీకరించిరి. వీరు వారణాశి నివాసులగు శ్రీ శంకరానందగిరి స్వామివారి దగ్గఱ తురీయాశ్రమమును స్వీకరించిరి. శ్రీ మలయాళ స్వామివారికి తురీయాశ్రమము స్వీకరించుట కేంతమాత్రమిష్టములేదు. మోక్షమును పొందుటకు సన్యాసాశ్రమములు కాని స్త్రీ పురుషాది భేదములు కాని కారణములు కావని వారు కలవిచ్చు చుండిరి.

దానికిశ్లోకమును బోధించుచుండిరి.

శ్లో. వటుర్వా గృహీతా యతిరపి జటీవా తదితరో
నరోవా యస్సశివ్దభవతు భవకిం తేన భవతి:
యదీయం హృత్పద్మం యది భవదధీనం పశుపతే!
తదీయస్త్వంకంభోభవవిధిభవభారంభవ వసాసి.

ఏ ఆశ్రమములో నుండి యైనా ముక్తిని పొందవచ్చును దానికి మనో నిగ్రహమే ప్రధాన కారణము. కేవలము కాషాయవస్త్రములు ధరించినంత మాత్రముచేత సన్యాసి కాజాలడు. మోక్షార్థుడుకాడు. జ్ఞానాన్యజ్ఞాన కర్మజ్ఞాన్యాసం సంన్యాసం కవయోవిదుః, అని భగవద్గీతలో చెప్పియున్నారని వారు బోధించెడివారు. మరియు.

శ్లో. సుహృయాం గేహేజా బహిరపి వసేద్వాది శిఖరే
జలేవా పప్నోవా వసతు వసతేః కింపదఫలమ్
సదా యస్యైవాన్తః కరణమపి శాంతం తపవదే
స్థితంచే ద్యోగ్యోసౌ సతవపరమ యోగీ సతవసుఖీ.

భగవంతునియందు ఎవడైతే తన మనస్సును లీనము చేయుచో వాడె యోగి, పరమజ్ఞాని, పరమసుఖి, అని బోధించెడివారు. ఈ శాలములో కేవలము కాషాయవస్త్రములను ధరించి సరియైన అనుష్ఠానము చేయక కొందరు తిరుగుచూ, సన్యాసియొక్క విలువను పోగొట్టివారని తలంచి శ్రీ స్వామివారు తాము గొప్ప తపశ్శక్తి సంపన్నులైనప్పటికీ ఎవరికీ కాషాయము నివ్వలేదు అనుష్ఠానమును సక్రమముగా ఎవరైతే చేయుదురో, వారిని బాగా పరీక్షించి ఒకరిద్దరికి మాత్రమే వారు తమచేతిలో సన్యాస మొసంగినారు అడిగిన వారందరికి యజ్ఞోపవీతము యిచ్చి పుంగవుల యొక్కయు పరివ్రాజకులయొక్కయు గౌరవ ప్రతిష్ఠలు పోగొట్టుట వారికి సమ్మతము కాదు. పోమరులైన సన్యాసులను చూచినచో వారికి కోపము నభిశిఖ పర్యంతము వ్యాపించును. పోమరులకు చోటులేదని, వారు ఆశ్రమములో ప్రతిరోజు ఇద్దరుపిల్లలచే ఈ కార్యమును చెప్పించెడివారు. ఒక బోర్డునందు వ్రాసి అందరికి తెలియునట్లు కట్టించినారు.

1926 మొదలుకొని సనాతన వేదాంత మహాసభ అనెడి పేరుతో ప్రతిసంవత్సరము ఒక్కొక ప్రాంతములో సభ జరిపెడివారు. ఆ సభయందు మంత్రయోగ వేదాంతముల యొక్క చర్చలు సాగుచుండెను. శ్రీ స్వామివారు అన్నిమతములను సుంతవని చెప్పెడివారు. మత దూషణకు కాని జాతి ధూషణకు కాని యే మాత్రము సహించెడివారు కారు. కొందరు క్రైస్తవమును దూషించెదరు మరికొందరు మహమ్మదు మతమును దూషించెదరు. కాని శ్రీస్వామివారు భగవద్గీత, భూరాణ, బైబిలు నూడింటిని సమన్వయపరచి బోధనగావించెడివారు. కుష్కవేదాంతులకు శ్రీ స్వామివారు సింహస్వప్నమై కన్పించెదరు.

నియమమును అతిక్రమించుట శ్రీ స్వామివారికేమాత్రము సహించరు వారు నియమము బద్ధముగ నుండియు ఆదరించియు ఇతరులకు బోధించెదరు, "నన్నే యోనియమంబిసా" నియమము లేనిదే శ్రేయస్సున్నదని బోధించెడివారు.

ఆశ్రమములో పండ్రెండు గంటలకు భోజనము గంట కొట్టబడును. ఐదు నిమిషములు ఆలస్యమైనచో వారెవరైనాసరే భోజనశాలకు చెలువలయందువలసినదే! ఐదు నిమిషముల తరువాత భోజనశాలకు తలుపులు మూసుబడును, వారిఆశ్రమంలో యుండెడి ఏ సన్యాసియైనను సరే కొన్ని గంటలు పనిచేసినచో భోజనము లేనిచో లేదు. నిత్యము మేమ్మామక్కుమూసుకొని కూర్చొనెదము. అనే వారికి స్వామివారి ఆశ్రమములో స్థానములేదు.

సంస్కృతభాషా పోషణ

శ్రీ స్వామివారు 1926వ సంవత్సరములో చిత్తూరు జిల్లా ఏర్పేడు సమీపమున శ్రీ వ్యాసాశ్రమమును స్థాపించినారు. ఈ ఆశ్రమములో సంస్కృతపాఠశాలను గురుకుల పద్ధతిలో నడుపుటకు స్థాపించినారు. ఆంధ్రదేశము యొక్క నలుమూలల నుండి విద్యార్థులు విద్యనభ్యసించుటకు వచ్చుచు నేదియ. 1933 సంవత్సరము జూలై నెలలో నేను ఆ సంస్కృత పాఠశాలలో చేరితిని. నా కదివరలో కాపు ఉండెడిది. శ్రీ స్వామివారు హిందూమత సాంప్రదాయముగ పిలక పెట్టించుకొనవలయునని నాకు నెల వొసంగిరి. నేనొక్కడనే పిలకతలిగి యుండునేకాబట్టి నాకు కొంచెము కష్టమైనది. తరువాత ఆశ్రమ విద్యార్థులందరు పిలకలతోనే కనిపించినారు. ఒకవైపు సన్యాసులు కాషాయంబుండనము చేసికొని కాషాయవస్త్రములు ధరించి ఇటునటు తిరుగుటను గాంచితిని. నాకు గ్రాపు తీసి పేసితి నే అనెడి, పిస్గు కాస్తా పోయినది. అరుగురు గురువులతో ఆ పాఠశాల విరాజిల్లుచుండెను. తర్కవ్యాకరణ శాస్త్రములు, సంస్కృత భాషయందలి పంచకావ్యములు, నాటకములు గురువులు బోధించెడివారు. అప్పట కాషాయ గుంటయను, ఒక పరను- కలదు. ఆ పరన్నుయందు ఎల్లప్పుడు జలముండును. కాషాయపువ్వులు. కలువ పువ్వులు చూచుటకు చాలమనోహరముగ నుండును. దానినిచూచిన శాదంబరి యందలి అచ్ఛోద సరస్సు జ్ఞాపకము వచ్చును ఆ ఆశ్రమమును తిలకించిన బాణభట్టువర్ణితమైన ఆ జాబాలి మహర్షి అవతరించినారా? ఏమి అనునట్లు కాన్పించును. పటువులు వృక్షచ్ఛాయలయందు దాసీనులై, సిద్ధాంతకౌముది, తర్కసంగ్రహము, మంత్రావళి, ప్రకాశరుద్రీయము వల్లించుచుందురు. ఆశ్రమమునం దంతట ఎక్కడజూచినను, శాస్త్రఘోషములు వినిపించుచుండును. పంచ్రాజకులు, ఉపనిషద్భాష్యము బ్రహ్మసూత్ర భాష్యము, గీతాభాష్యము పూర్వపక్ష సిద్ధాంతములతో వాగ్వాదములు చెలరేగు చుండెడివి. దీనిని చూచినవారికి కలియుగమున ఇట్టి గురుకుల పద్ధతితో సంస్కృత భాషను పోర్చెడి ఆశ్రమము ఉన్నదా? అనెడి సందేహము జనించక తప్పదు. శ్రీమంతుల బిడ్డలు, పేదవారి పిల్లలు అనే విభేదము లేక అందరు ఆశ్రమ నియమములకు బద్ధులు కావలసినదే.

ఆ పాఠశాల 1926 సంవత్సరములో ఎనుబదిమంది విద్యార్థులతో ప్రారంభమై ఈనాడు ఐదువందలమంది బాలబాలికలతో అభివృద్ధిజెంది సంస్కృతోన్నత పాఠశాలగ విరాజిల్లుచున్నది. బాలికలకు ప్రత్యేకమైన హాస్టలు, వసతి గృహములు, ఏర్పాటు గావించబడినవి. ఈనాడుకూడా గురుకుల పద్ధతితో నియమములతో జరుగుచుండెడి సంస్కృత విద్యాలయము భారత దేశములోనే లేదేమో? అనిపించును.

అనాథ శరణాలయము

శ్రీవారు వ్యాసాశ్రమము లోనే అనాథశరణాలయము స్థాపించినారు. ఇందలి రెండు వందలమంది విద్యార్థులు అనాథ బాలబాలికలు విద్యనభ్యసించుచున్నారు. వీరికి సమస్త పోషణ శ్రీవారే చేయుచుందురు. ఇన్ని విధములుగా సేవచేసిన శ్రీమలయాళ స్వాములవారు, మహర్షిగా ఆదర్శ సంఘసేవకుడుగా, ఆంధ్రులకు సేవ యొనర్చి. తానీ లోకమునకు వచ్చిన కార్యము పూర్తిచేసికొని తన 85 ఏట జూలై 12 తేదీ రాత్రిసమయమున దివంగతులైనారని గద్గదస్వరముతో వచించుచున్నాను. వారిని కోల్పోవుట ఆంధ్రుల దురదృష్టమే గాక, భారతమాత ఒక మహర్షి పుత్రులలో ఋషిపుంగవుని కోల్పోయినది. ఇదేమహర్షి మలయాళస్వాముల వారికి నాథ క్ష్యంజలినిఘటించు చున్నాడను

# బహుముఖాభివృద్ధికి రాష్ట్రములో పెక్కు అవకాశాలు

## శ్రీ ఎస్. పి. లోకనాథన్ సిఫార్సులలో వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 5

జాతీయ ఆర్థిక పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డా॥ పి.ఎస్. లోకనాథన్ తయారుచేసిన మెమొరాండమ్ పత్రములో గల సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం మొన్న ప్రకటించింది. భవిష్యత్తులో రాష్ట్రంఅభివృద్ధి చెందడానికి చాలా అవకాశాలున్నాయని అయితే ప్రధానమైన పెక్కు వనరులను సక్రమంగా వినియోగించుకోవలసి వున్నదని శ్రీ లోకనాథన్ తమపరిశీలనలో వెల్లడించారు. రాష్ట్ర ఆర్థికపరిస్థితి చాలవరకు వ్యవసాయం మీద ఆధారపడివున్నదని, వ్యవసాయరంగం బలహీనంగా వున్నదని, పారిశ్రామిక రంగం వెనుకబడివున్నదని ఆయన తమ పరిశీలనలో పేర్కొన్నారు. ఆహారధాన్యాల విషయంలో రాష్ట్రం స్వయంపోషకంగా వున్నప్పటికి ప్రజల జీవనోపాధికి సరిపడినంత పంట మాత్రమే పండించే విధానం యిక్కడ అమలులో వున్నదని ఆయన వెల్లడించారు. ఈ విధంగా పంటలు పండిస్తున్నా అవి స్వయం సమృద్ధిగా వుండటానికి కారణం ఘనసారం నీటి సారం, నీటివనరులు మున్నగునవేనని శ్రీ లోకనాథన్ వివరించారు. గనుల పరిస్థితికూడ యిదేమోస్తరుగా వున్నదని అటవీ మత్స్యసంపదలు వాణిజ్య ప్రయోజనాల నిమిత్తం యింతవరకు వినియోగించుకోవటం జరగలేదని ఆయన అన్నారు.

పారిశ్రామిక రంగంలో వెనుకబడి వుందని రాష్ట్ర ఆదాయంలో పరిశ్రమలనుంచి 18శాతము మాత్రమే లభిస్తున్నదని తరంగంలో కుటీర, లఘు పరిశ్రమలు మాత్రం యెక్కువగా వున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్ర జనాభా సంఖ్య 8 కోట్ల 60 లక్షలని యేటా 1.8 శాతం చొప్పున జనాభా వృద్ధి అవుతోందని దీని దృష్ట్యా ఆదాయాన్ని పెంపుచేసుకోవడానికి ప్రస్తుతమున్న వనరులను అన్నింటిని తగువిధంగా వినియోగించుకోవాలని శ్రీ లోకనాథన్ సిఫార్సు చేశారు. వచ్చేసంవత్సరములో వ్యవసాయరంగంవిధిగా ప్రముఖంగా పాత్ర వహించాలనిపారిశ్రామికీకరణకు తగుప్రోత్సాహ మివ్వాలని ఆయన సలహా యిస్తూ యిప్పుడు నిర్మాణ దశలో వున్న ప్రాజెక్టులు పూర్తిఅయితే ప్రస్తుతం సాగు అవుతున్న పంటభూముల విస్తీర్ణం రెట్టింపు కాగలదన్నారు. వ్యవసాయ రంగాన్ని మళ్ళించాలని పంటలుపండించే పద్ధతి మారాలని, యెక్కువ విలువగల పారిశ్రామిక వాణిజ్య పంటలు పండించేందుకు కృషి జరగాలన్నారు. కొత్త ప్రాజెక్టులవల్ల లభించేనీటిని సాగు అయ్యే ఆయకట్టు ప్రాంతాలకు చెందిన మెట్ట భూములకు ప్రవహింప చేయాలని ముఖ్యముగా సర్కారు జిల్లాలోని వరిపంటలు పండించే పద్ధతిని తక్షణం మార్చాలని మెట్ట భూములకు నీలు న్నంతవరకు విద్యుత్ సహాయంతో నీరు సరఫరా చేసే పద్ధతిని అమలు పర్చాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమాన్ని అమలు జరిపే సమయంలో అభివృద్ధి చెందుతున్న దశలో వున్న ప్రాంతాలు పెట్టుబడికి డబ్బులేక పనులు చేయడానికి మనుష్యులు లభించక యిబ్బందులకు గురికావడం జరుగుతుందనీ శ్రీ లోకనాథన్ తమ సిఫార్సులలో తెలిపారు. ఈ యిబ్బందులను తొలగించుటకు అభివృద్ధి చెందిన ప్రదేశాలనుంచి యెక్కువ జనాభాగల రైతు కుటుంబాలను నిర్మాణాత్మకంగా కొత్త ప్రాజెక్టుల తరలించటం అవసరమన్నారు. ఈ సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని 1961-7. సంవత్సరాల మధ్య (పదేండ్ల కాలంలో) 8 వందల కోట్ల రూపాయలు వ్యయంకాగల ఒక పథకాన్ని శ్రీలోకనాథన్ పూనాలో పెట్టుకొన్నారు. రాష్ట్రంలో పశుసంపద వాణిజ్య రీత్యా వినియోగించవలసినదానికి, పశుసంపద అభివృద్ధికి, కోళ్ళ పెంపకం పాడి సంపద అభివృద్ధికి మత్స్య పరిశ్రమ ప్రగతికి మాంసం వ్యాపారం పెంపొందటానికి అయన సూచనలు చేశారు. అటవీ సంపదను అభివృద్ధి చేసి తద్వారా ప్రయోజనం సాధించుటకు రాష్ట్రంలోని గనులలో లభించే ముడి యినమును సక్రమంగా వినియోగించుకొనుటకు నిర్మాణాత్మకమైన సూచనలను చేశారు. శాస్త్రీయపద్ధతులలో మైనాగములను అభివృద్ధిచేసితద్వారా మైనాయెగుమతులను అభివృద్ధిచేసుకోవచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారాయన. ఆర్థిక పరిస్థితి సమానంగా వుండటానికి పెద్దపరిశ్రమలు యెక్కువ సంఖ్యలో నెలకొల్పబడాలని ఆ విధముగా జరుగనిచో కష్టమని ఆయన చెప్పారు. 3, 4 పంచవర్ష ప్రణాళికల కాలంలో అభివృద్ధి చెందటానికి వ్యవసాయంపై ఆధారపడే యితర వర్గాలు వున్నాయని వాటినివిభంగా రూపొందించాలని సిఫార్సు చేశారాయన. రోజుకు 20 వేల టన్నుల చెరుకును ఆడగల పంచదార మిల్లులు, సాలుకు 6 కోట్ల 80 లక్షల పౌనుల మాలు ఉత్పత్తి చేసే కొత్త మాలు మిల్లులు రోజుకు 480 టన్నుల కాగితాన్ని తయారు చేసే 6 కాగితం మిల్లులు యేడాదికి 12 వేలటన్నులుఉత్పత్తి చేసే రేయాం కెమికల్ పరిశ్రమలు మొదలైనవి. రాష్ట్రములో చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి యెంతో అవకాశమున్నదని యిస్సుడున్న కుటీర పరిశ్రమలను లఘు పరిశ్రమలుగా రూపొందించాలని ఆయనసూచించారు

పరిశ్రమల అభివృద్ధికి యితర రంగాల ప్రగతికి 1965-66 నాటికి 5 వందలు మెగావాట్లు 1970-71 నాటికి వెయ్యి మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవసరమని దీనిని సరఫరా చేయుటకు 6వందలు మెగావాట్లుత్పత్తిచేసే హైడ్రో విద్యుత్ కేంద్రం, 4 వందల మెగావాట్లు సరఫరా చేయు థర్మల్ స్టేషన్లు వెలకొల్పాలని శ్రీ లోకనాథన్ సూచించా

భారీయెత్తున పారిశ్రామిక కార్యాలు కల్పించుటకు 18 వందల మళ్ళ జాతీయ రహదార్లు, 19650 మైళ్ల నరోస్ రోడ్లు పల్లె ప్రాంతాలలో 85500 మైళ్ల పొడవున రోడ్లు నిర్మించాలని వాలుగు కొత్త రైల్వే మార్గాలను యేర్పాటు చేయాలని విశాఖపట్నపు నౌకాస్థానాన్ని విస్తృతం చేయాలని ఆయన చేసిన సిఫార్సులలో పేర్కొన్నారు. సాంకేతిక శిక్షణ సౌకర్యాలు హెచ్చించాలని 11 వేల మంది యింజనీర్లు, 59 వేల మంది నిపుణులు అర్ధనిపుణులు 88 వేల మంది ఉపాధ్యాయులు అవసరమని ఆయన చెప్పారు. పబ్లిక్ రంగాలందు 3, 4 పంచవర్ష ప్రణాళికల కాలంలో ఆయన సూచించిన ప్రకారం అభివృద్ధి పనులు చేయుటకు రూ. 1788 కోట్లు అవసరం.

---

# కాశ్మీర్ భారతదేశ అంతర్భాగం

భారతరాయబారి శ్రీ చాగ్లా స్పష్టీకరణ

డల్లస్, ఆగస్టు 5

కాశ్మీర్ సమస్య యితరుల జోక్యముతో పరిష్కారం కాదని బెల్జియంలోని భారతరాయబారి శ్రీ యం.సి. చాగ్లా ఒక ఇంటర్వ్యూలో చెప్పినట్లు నిన్న (ఇక్కడి పత్రిక) "టైమ్ హెరాల్డ్"లో ప్రచురించబడింది. కాశ్మీర్ వ్యాయరీత్యా రాజ్యాంగరీత్యా భారతదేశపు అంతర్భాగమని శ్రీ చాగ్లా ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఏ మరతులు లేకుండా కాశ్మీర్ లో "జనవాక్యం" జరపండని భారతదేశానికి భద్రతాసంఘం చెప్పలేదని ఆయన అన్నారు. కాశ్మీర్ లో జనవాక్యం జరుపుటకు పాకిస్థాన్ కొన్ని బాధ్యతలను నిర్వహించవలసిన మరతుకలదని ఈనాటివరకుఆదేశంతనబాధ్యతలనువెరవేర్చలేకపోయిందనిశ్రీచాగ్లాచెప్పారు

కాశ్మీర్ లో జనవాక్యం ఎందుకు జరపలేదని భారతదేశాన్ని అడగాలని ఈ సమస్యను గురించి పాకిస్థాన్ కు వ్రాసేటప్పుడు ఆ దేశం తన బాధ్యతలను ఎందుకు వెరవేర్చలేదని అడగాలని ఆయన సూచించారు. కాశ్మీర్ ప్రజలు ఒకటికి మూడుసార్లు తమనిశ్చితాభిప్రాయాన్ని వెల్లడించారని శ్రీ చాగ్లా చెబుతూ ఇంకా ఇలాఅన్నారు.

ప్రజాస్వామ్యం బాధ్యతం మాదిరిగా ఇంట్లో ప్రారంభంకావటం అవసరం. భారతదేశంలో తాను నివసిస్తున్నాను కాబట్టి కాశ్మీర్ 14 యేండ్ల క్రిందట నిర్ణయం తీసుకున్నది. అప్పటి నుంచి యిప్పటివరకు యెన్నో జరిగిపోయాయి. కాశ్మీరు ప్రజల జీవన స్థాయిని పెంపుచేయుటకు భారతదేశం పెద్దమొత్తాన్ని వెచ్చించింది. కాశ్మీరు ప్రజలు ఆనందాన్ని అనుభవిస్తున్నారు కాశ్మీరులో యేర్పడుతున్న శాంతియుత వాతావరణాన్ని భగ్నంచేయాలన్న ఉద్దేశంతో మతవాదులు జనవాక్యము కావాలని అంటున్నారు.

భారతదేశం ఒక సెక్యులరు దేశం. ఈ దేశంలో నివసిస్తున్న 50 మిలియన్ ముస్లిములు తోటిప్రజలు అనుభవిస్తున్న అన్ని హక్కులను సౌకర్యాలను అనుభవిస్తూ వారిమతానుసారం జీవయాత్ర చేస్తున్నారు.

హిందువులకు ముస్లింలకు రెండువేర్వేరుఉండాలన్న ప్రాతిపదికపై భారతదేశ విభజన జరిగింది తద్వారా పాకిస్థాన్ యేర్పడింది. పాకిస్థాన్ అదే సిద్ధాంతపై కాశ్మీరును కోరుతున్నది. అక్కడి జనాభాలో అత్యధిక సంఖ్యాకులుగా వున్న ముస్లిములు తనతో చేరతారని ఇండియాలోవుండరని ఆ దేశం భావిస్తున్నది. పాకిస్థాన్ అనుసరిస్తున్న యీ సిద్ధాంతాన్ని భారత ప్రజలమైన మేము యెన్నడూ ఒప్పరాదు. భద్రతా సంఘం ఈ సందర్భములో చేసిన తీర్మానంవలన మంచి జరుగలేదు. పరిస్థితులు కలుషితంకావడానికి ఇది దోహదంచేస్తుంది. అయితే పాకిస్థాన్ కు వ్యతిరేకముగా మావల్ల యేమీజరుగలేదు. నిర్యుద్ధప్రకటనచేసి మమ్ములను కలుపు వలసిందని అయూబుమనుయిదివరకు కోరాము, తిరిగికోరుతాముఅని శ్రీచాగ్లా తెలియజేశారు.

---

చెందిన విద్యార్థులు చిత్రించిన చిత్రాలు కూడా చేరిఉన్నాయి. గవర్నర్ ప్రసంగిస్తూ రాజస్థానీ చిత్రకళలో మొగల్ కళాసంస్కృతి కూడా మిళితమై ఉన్నదన్నారు. రాష్ట్ర లలిత కళా అకాడమీ అధ్యక్షులు శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి గవర్నర్ ప్రభృతులకు స్వాగతం చెబుతూ రాష్ట్రంలోని చిత్రకళాకారులు రాజస్థానీ చిత్రకళను పరిశీలించడానికి ఈ ప్రదర్శనం వీలు కల్పించగలదన్నారు.

కళాకారులు చాలామంది చిత్రలేఖనంలో నూతనవంధా ననుసరించటము జరుగుతోందని అతిముఖ్యమైన శాస్త్రీయ చిత్రకళను కూడ వారు గుర్తులో పెట్టుకోవాలని అందలి ఉత్తమరీతులు గ్రహించాలని ఆయన చెప్పారు. శ్రీ ఎల్.ఎస్. గుప్త లలితకళా అకాడమీ కార్యదర్శి మాట్లాడుతూ అంతర్ రాష్ట్రీయసంస్థయిలో ఇక్కడప్రదర్శనం ఏర్పాటు చేయబడిన మొదటి ఎగ్జిబిషన్ యిదే నన్నారు. దీనిలో ప్రదర్శనానికి ఉంచబడిన చిత్రాలు భారతప్రాచీనసంస్కృతికి చెందినవన్నాయని ఆయనతెప్పారు.

(స్వ. వి.)

# రాజస్థానీ చిత్రకళా ప్రదర్శనం

రాష్ట్ర గవర్నర్ చే ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 5

పబ్లిక్ గార్డెన్స్ లోని అజంతా పెవిలియన్ లో రాజస్థానీ లలితకళా అకాడమీ, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ సంయుక్తంగా యేర్పాటు చేసిన రాజస్థాన్ కళా ప్రదర్శనానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నిన్న ప్రారంభోత్సవంచేస్తూ రాజస్థానీ చిత్రకళ అపరీతులలో చూపవలసి దృష్టి వాకిస్తుంచగలదన్నారు. ఈ కార్యక్రమానికి హోంశాఖ సహాయమంత్రి శ్రీమతి లలితాసచార్, విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు మొదలయినవారు కలరు.

ఈ చిత్రకళా ప్రదర్శనంలోనుంచకు పైగా చిత్రాలు ప్రదర్శించబడినాయి వాటిలో మనూరు డజన్ స్కూళ్ళకు

# లేఖావళి

పుష్టిలేని తిండివల్లశక్తిలేనిప్రజలు

అయ్యా,

ఈనాడు మన ప్రభుత్వం అధికాహారోత్పత్తి కార్యక్రమానికై కోటాను కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ వుంది. అధికాహారోత్పత్తి సాధించినంతమాత్రాన లాభంలేదు. దేశంలో నివసించే ప్రజానీకానికి పుష్టికరమైన ఆహారం సరియైన తూకంలో లభించినపుడే అహార స్వయం పోషకత్వానికి యథార్థమైన విలువ వుంటుంది.

మనదేశంలో నివసిస్తున్న 44 కోట్ల జనాభాలో పగం మందికి అర్ధాన్నం మాత్రమేలభిస్తున్నదని ప్రపంచ ఆ